THE ANDHRA PATRIKA, MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు. ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, సుందరాసు 1.

ఆంధ్రపత్రిక

విశాఖపట్నం వారు... ఆంధ్ర, సీడెడ్, నైజాం లలో
స్త్రీ సాహసము
విజయవంతముగా ప్రదర్శింపబడుచున్నది

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 154 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 4-9-1951 వెల 1 అణా, హోల్ 0-1-2.

ఆంధ్రరాష్ట్రం విషయమై ముఖ్యమంత్రికి శాసనసభ్యుల విజ్ఞప్తి

జపాన్ శాంతిసంధి

ఇండోనీషియా స్థితి

జకర్తా, సెప్టెంబరు 2: తోటి ఆసియా దేశాలు, ఇండియా బర్మాలు, శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి హాజరు కాకూడదని నిశ్చయించుకున్న కారణంచేత, ఈ జపాను శాంతి ఒడంబడిక సమావేశంలో ఇండోనీషియా ఏకాకి అయిపోతుంది,

"తృతీయపక్షం" తరఫున సమావేశానికి హాజరయ్యే దేశం ఇండోనీషియా ఒక్కటే. ఇట్టి సందర్భంలో శాంతి ఒడంబడిక ముసాయిదాలో మార్పులు చేయించాలంటే ఇండోనీషియాకు ఒక్కదానికి అది సాధ్యంగాని పని. కష్యాపజాతి చేరి ఉభయులు కలిసి ఒడంబడికను ప్రతిఘటించడము వేరే ఇండోనీషియాకు ఎంతమాత్రం వాంఛనీయం కాదు; కనుక ఒడంబడికలో కానుకోరిన మార్పులు చేసినా చెయ్యకపోయినా దానిమీద ఇండోనీషియా సంతకం పెట్టక తప్పేటట్టులేదు.

శనివారంనాటికి సంతకాలు: జపాన్ ప్రధాని విశ్వాసం

శాన్‌ఫ్రాన్సిస్కో, సెప్టెంబరు 2: శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి హాజరవుతున్న జపాను ప్రతినిధివర్గానికి వాయికపడున్నూ, జపాన్ ప్రధానమంత్రియున్నూ అయిన షిదేరాయోషిడా ఈవేళ విమానంలో ఇక్కడికి వచ్చాడు. సమావేశ కార్యక్రమం అనుకున్న ప్రకారం పూర్తి అయి, శనివారం నాటికల్లా ఒడంబడిక నిమిత్త సంతకాలు కానుకలని ఆశ ఉన్నదని ఆయన అన్నాడు. శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశాన్ని అధ్యక్షుడు ట్రూమన్ సుంగళవారంనాటి రాత్రి ప్రారంభిస్తారు. జపాన్ ప్రధానమంత్రికి విమానాశ్రయంవద్ద అఖండమైన స్వాగతం ఇవ్వబడింది.

ఇజ్వెస్టియా వ్యాఖ్య

మాస్కో, సెప్టెంబరు 2: "శాంతియాచనచేసిన జపాను శాంతి ఒడంబడిక ముసాయిదాకు ఆసియాలో పెద్దరాజ్యాలు కొన్ని అయినా ఆమోదిస్తాయేమో అని అమెరికా చాలా ఆశించింది; కాని శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి హాజరు కావడానికి ఇం

[2-వ పేజి చూడుడు]

నెహ్రూకు మరొక లేఖ

కుమారస్వామిరాజా సూచన

మద్రాసు, సెప్టెంబరు 3: నేటి ఉదయం ముఖ్యమంత్రి కుమారస్వామిరాజాగారివద్దకు ముగ్గురు రాష్ట్ర శాసనసభ్యులు-వెన్నెలకంటి రాఘవయ్య, దిగువుర్తి రామస్వామి, వాడ్రేవు జగ్గరాజు గారలు-స్వామి సీతారాం ప్రాయోపవేశ విరమణను సాధించడానికై రాయబారం వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధీనంలోవున్న ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించవలసిందని ముఖ్యమంత్రికి విన్నవించారు. భారతప్రధానికి రెండు, మూడు రోజులలో తాము ఒక లేఖ వ్రాయబోతున్నట్లు ముఖ్యమంత్రి వీరికి సూచించారని తెలుస్తున్నది.

స్వామి సీతారాం ప్రాయోపవేశ సందర్భాన్ని ఢిల్లీకి బయలుదేరిన దూత అన్నాప్రగడ కామేశ్వరరావుగారు నేటి ఉదయం గుంటూరు నుంచి మద్రాసు వచ్చారు. వారు ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారిని ఇవాళ ఉదయం సందర్శించి స్వామివారి ప్రాయోపవేశ సందర్భాన ఆంధ్ర ప్రాంత మంతా అట్టుడికిపోతున్నదనీ, రాష్ట్ర నిర్మాణానికి సత్వర చర్యలు గైకొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని వేడుతూ మద్రాసు శాసన సభవారు ఒక తీర్మానాన్ని ఆమోదించడం అవసరమనీ స్వామివారి ప్రాయోపవేశాన్ని విరమింప చేసేయత్నం ప్రభుత్వం చెయ్యాలని సూచించారు.

తర్వాత ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామి రాజాగారిని చూచి అసెంబ్లీవారు ఒక రాష్ట్ర నిర్మాణానికి కేంద్రప్రభుత్వాన్ని ప్రేరేపిస్తూనూ, విభజన సంఘంలో వచ్చిన విభేదాల పర్యవసాలు చెయ్యడానికి సరిహద్దు విచారణ సంఘాన్ని మధ్యవర్తి నియామకాన్ని చెయ్యాలని కోరుతూనూ ఒక తీర్మానం చేయగోరారు.

ఇదివరకు మద్రాసు ప్రభుత్వం రాష్ట్రాన్ని నిర్మించాలని తీర్మానాలు చేసి ఉన్నదనీ, అందువల్ల కొత్తగా తీర్మానం చేసినంత మాత్రాన ప్రయోజనం ఉండదనీ, పైగా ఈ తీర్మానం రావడానికి అధికారదిన మేదీ సమావేశంలో రావడం లేదనీ ముఖ్యమంత్రి చెప్పారని తెలుస్తోంది. స్వామివారు ప్రాయోపవేశాన్ని విరమించాలని తామూ శతవిధాల అభిలషిస్తున్నామనీ ఈ సందర్భంలో జనక ప్రధాని నెహ్రూకు జాబు వ్రాసిఉన్నామనీ, వారి వైఖరి స్పష్టంగా తెలిపే ఉన్నారనీ, ఇప్పుడు అంతకన్న తాము చెయ్యగలిగింది ఏమీ లేదనీ చెప్పారట.

అ. కామేశ్వర రావుగారు ఈ రాత్రి ఢిల్లీ బయలుదేరుతున్నారు.

సభ్యుల రాయబారం

వెన్నెలగంటి రాఘవయ్య, దిగువుర్తి రామస్వామి, వాడ్రేవు జగ్గరాజుగారలు నేడు ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగారిని చూచి స్వామి సీతారాం ప్రాయోపవేశ విరమణ యత్నాలను గూర్చి మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్ర విభజనసంఘంలో వచ్చిన తగాదాల పరిష్కారానికి వినోబా భావేగారిని మధ్యవర్తిగా నియమించవలెనని కేంద్రానికి సూచించవలెనని కోరారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధీనంలో ఉన్న ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించవలెనని గూడా ఈ శాసనసభ్యులు ముఖ్యమంత్రికి విన్నవించారు.

శాసనసభ్యుల విజ్ఞప్తిని సానుభూతితో ఆలోచిస్తామనీ, వారు చేసిన సూచన సందర్భంలో భారతప్రధానికి రెండుమూడు రోజుల్లో ఒక జాబు వ్రాయగలమనీ గూడా ముఖ్యమంత్రి చెప్పారని తెలుస్తోంది.

స్వామీ సీతారాం కు ముఖ్యమంత్రి లేఖ

గుంటూరు, సెప్టెంబరు 3: మద్రాసురాష్ట్ర ముఖ్యమంత్రి పి. యస్. కుమారస్వామి రాజాగారు, గత 24 వ తేదీన స్వామి సీతారాంకు వ్రాసిన లేఖలో, సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణమే తన అభిలాష అని తెలియపర్చారు. "అయితే రాష్ట్రం త్వరగా ఏర్పడడం మన్నదీ, ఆంధ్ర నాయకులలో వికసత్వం పైనె యెక్కువగా ఆధారపడిఉన్నది. రాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన కొన్ని ముఖ్య విషయాలపైనైనా వారంతా ఏకాభిప్రాయానికి రావడం అవసరం" అని కుమారస్వామి రాజాగారు స్పష్టపరిచారు.

స్వరాష్ట్ర వాంఛను చాటాలని స్వామీ ఉద్బోధ

గుంటూరు, సెప్టెంబరు 3: "ఆంధ్ర రాష్ట్రావతరణ పథ సమయం త్వరగా సమీపిస్తోంది. ఈ పదవ కాళ్ళన్ని జారవిడువక ముక్కోటి ఆంధ్రులు స్వరాష్ట్ర సముపార్జనా కాంక్షను సుస్పష్టంగా ప్రకటించాలి. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి, ప్రధాని నెహ్రూ తత్ప్రకారం ప్రవర్తించవలసిన రవే నానమ్మకం" అని స్వామి సీతారాంగారు నేడు, పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఆంధ్రప్రజల నుద్దేశించి

(2-వ పేజీ చూడుడు)

పర్షియా మంత్రికీ, శాసన సభ్యుడికీ ముష్టియుద్ధం

టెహరాన్, సెప్టెంబరు 2: అన్ని రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాలకూ సైర్లైన్ సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కావలసిన ధనం ప్రభుత్వం దగ్గర లేదని అన్నాడని తంతి తపాలా శాఖామంత్రి యూసుఫ్ మోషన్‌ను, పార్లమెంటులోంచి బైటికివస్తుండగా, అబ్దుల్‌ఖాదిర్ ఆజాద్ అనే పార్లమెంటు సభ్యుడు చేతులోనున్న ఫ్రీ కేసుతో నెత్తిమీద మొత్తాడు. ఆజాద్ రివాల్వరుకూడ తీసి జడిపించాడని కొన్ని పత్రికలు వ్రాశాయిగాని ఆ సంఘర్షణను ప్రత్యక్షంగా చూచిన వారు ఎవ్వరూ ఆ విషయాన్ని ధ్రువపరచలేదు. యూసుఫ్ మోషనూ, ఆజాద్ కొంతసేపు ముష్టాముష్టిగా యుద్ధం చేసుకున్నారు. ఇది అయిన పింటనే, యూసుఫ్‌మోషన్ పార్లమెంటులో వచ్చి తల దాచుకున్నాడు.

ఆజాదూ అతని అనుయాయులూ తనను హత్య చేస్తారేమో అని తాను భయపడుతున్నాననీ, అందువల్ల తనకు పార్లమెంటు భవనంలో ఆశ్రయం ఇప్పించవలసిందనీ, ఆయన ప్రభుత్వాన్ని అర్థించాడు. మంత్రివర్గం నేటి రాత్రి సమావేశమైనప్పుడు ఈ వ్యవహారం అంతా దర్శుకు వస్తుంది.

కాశ్మీర్ సమస్యపై నెహ్రూ అబ్దుల్లా, బక్షీల చర్చ

పరిషత్తుస్థాపన, గ్రామం రాయబారాల పరిశీలన

శ్రీనగర్, సెప్టెంబరు 2: ప్రధాని నెహ్రూ నేడు షెహ్మాషాహీ విశ్రాంతి గృహంలో కాశ్మీర్ ప్రధానమంత్రి షేక్ మహమ్మద్ అబ్దుల్లా, ఉపప్రధానమంత్రి బక్షీ గులాం మహమ్మద్, కాశ్మీర్ జాతీయసభ కార్యదర్శి సూలానా సయ్యద్ గారలతో ఇష్టాగోష్ఠిగా ప్రధానమైన సంభాషణలు జరిపారు. గ్రామం రాయబారము, సంస్థాన రాజ్యాంగ పరిషత్తు విషయమై వీరు చర్చ జరిపినట్లు తెలుస్తున్నది.

సాయం సమయమున నెహ్రూ, సి. రాజగోపాలాచారి, శ్రీమతి విజయలక్ష్మీపండిట్ గారలు షేక్ అబ్దుల్లా తమ గౌరవార్థమై చేసిన విందులో పాల్గొన్నారు. ఈ విందులో ఐక్యరాజ్యసమితి ప్రధాన పర్యవేక్షకుడు జనరల్ నిమ్మో గారు గూడ పాల్గొన్నారు.

నెహ్రూకు విద్యార్థుల అభివందనాలు

శ్రీనగర్ సెప్టెంబరు 2. నేటి ఉదయము నెహ్రూ విద్యార్థుల గౌరవాభివందనములను గైకొన్నారు. శ్రీనగర మునందలి అన్ని విద్యాసంస్థల విద్యార్థులూ సమావేశమై నెహ్రూ గారి ప్రక్కగా ఒకరి తరువాత ఒకరు వెళ్లి గౌరవ వినమ్రతం జరిపారు. ఇది ఒక గంటసేపు పట్టింది. అటు తరువాత విద్యార్థులు డ్రిల్లు, వ్యాయామ క్రీడల ప్రదర్శనాలు, యోగవ్యాయామ, ప్రదర్శనాలు చేశారు. పండిత నెహ్రూగారు అభివందనము గైకొనడానికి వచ్చినప్పుడు భారతజాతీయ పతాకను, దాని ప్రక్కను కాశ్మీరు జాతీయ పతాకను ప్రతిష్ఠించారు. సైనిక బ్యాండు భారతజాతీయగీతమును పాడుచుండెను. తరువాత ప్రధాని శ్రీ సి. రాజగోపాలాచారిగారితో సహా కాశ్మీరు చిత్రకళా ప్రదర్శనాన్ని, చేతిపనుల ప్రదర్శనాన్ని వీక్షించారు. తరువాత నెహ్రూగారు సపరివారంగా ఇచ్చటికి శాలను మైళ్లదూరాన వున్న వాగిత్ సరస్సుకు వెళ్లి దానిలో స్నానం చేశారు. మధ్యాహ్న సమయమును వారు సుందరమైన ఆ సరస్సువద్ద గడిపారు.

ఎస్టేటు డ్యూటీల తీర్మాన విరమణ

రివెన్యూమంత్రి నిర్ణయంపై అసెంబ్లీ సభ్యులవిమర్శ

మద్రాసు సెప్టెంబరు 3: మద్రాసు అసెంబ్లీ నేడు స్పీకరు శ్రీ బి. శివషణ్ముగంపిళ్లైగారి అధ్యక్షతన సమావేశమైనప్పుడు, ప్రశ్నోత్తరాల తరువాతి రివిన్యూమంత్రి సీతారామరెడ్డిగారు ఎస్టేట్ డ్యూటీ తీర్మానాన్ని తాను ఉపసంహరింప దలచినట్లు తెలుపుతూ ఆతీర్మానం ప్రతిపాదించదలచలేదన్నారు.

విశ్వనాథం, శ్రీ పెట్టివాడు రాజా, అబ్దుల్ హమీద్‌ఖాన్ పి. నరేశన్ గార్లు రివెన్యూమంత్రి తీర్మానం ఉపసంహరించటానికి గల కారణాలను విశదపరచడం అవసరమనీ, ఎట్టికారణాలూ తెలుపకే తీర్మానం ప్రతిపాదించడం లేదనిమాత్రం చెప్పడం, నిబంధనల ప్రకారం క్రమం కాజాలదనీ అభిప్రాయం వెలిబుచ్చారు. సీతారామరెడ్డిగారు తాను తీర్మానం ఉపసంహరించడానికి కారణాలు తెలుపవలెననే నిబంధనలో నిర్బంధమేమీ లేదని బదులు చెప్పారు.

కరాచీకి లాయక్ అలీ తిరిగి రాక

కరాచీ, సెప్టెంబరు 3: అమెరికా యూరప్ ఖండాలలో ఇప్పటికి రెండు నెలలనుంచీ సాగిస్తున్న పర్యటనను ముగించుకొని హైదరాబాదు సంస్థాన మాజీ ప్రధాని మీర్ లాయక్ అలీ నేడు కరాచీకి తిరిగివచ్చాడు. ఇతడు ఏపనిమీద ఈ పర్యటన సాగించిందీ బయటపెట్టడం లేదు. జులై 11 వ ప్రయాణమై వెళ్ళేముందు లాయక్ అలీ పత్రికా ప్రతినిధులను చూడడానికి నిరాకరించారు. పి. టి. ఐ.

టిబెట్ రాజధానిలో చైనా సేనల ప్రవేశం

ఇండియా సరిహద్దులవెంట సైన్యం నడక

కాలింపాంగు, సెప్టెంబరు 2: టిబెట్ ముఖ్య నగరమైన లాసాలో కమ్యూనిస్టు చైనా సేనలు ప్రవేశించినవని కాలింపాంగుకు వార్తలు వచ్చినవి. ఈ కమ్యూనిస్టు సేనలు లాసాకు ఈశాన్యంగా 150 మైళ్ల దూరంలో ఉన్నటువంటి గ్యామడానుండి లాసాకు వచ్చిచేరినవి. మరొక కమ్యూనిస్టు సేన నైరృతి దిశగా గ్యామడానుంచి గ్యాంట్సేవరకు వెళ్లినదని తెలుస్తోంది. అది ఇండియాకు లాసాకు మధ్యస్థంగా ఉంది.

ఇండో-లాసా రోడ్డున్ను ఇండియానుంచి పిగాట్సేపాయే రోడ్డున్ను కలిసే చోట, గ్యాంట్సే ఉంది. మరొక కమ్యూనిస్టు సైనిక దళము భూటానుకు సరిహద్దులవద్ద నున్న సోనాజాంకు చేరింది. గ్యాంట్సేవద్ద భారత ప్రభుత్వి తరఫున ప్రతినిధి ఒకడు మకాం వేసి ఉంటున్నారు. ఆయనకు అంగరక్షకుగా భారతీయ సైనికులు కొందరు అక్కడ ఉన్నారు.

టిబెట్టులో కర్తక వ్యాపారం చేయుచున్నటువంటి కాలింపాంగులోని ఒక భారతీయ వర్తకుడు చెప్పిన వార్తలనుబట్టి కూడా పశ్చిమ టిబెట్టు నుండి కమ్యూనిస్టు చైనా సేనలు ఇండియా-టిబెట్టు సరిహద్దులమీదుగా టిబెట్టులోనికి పోవున్నవని తెలియుచున్నది. ఇండియా టిబెట్టు మధ్య జరిగెడి సరకుల రవాణాలకు సుంకములను కమ్యూనిస్టు చైనా అధికారులే బహుశః ఇకముందు నుండి వసూలు చేయగలరు.

టిబెట్టుకు భారతదేశము నుండి రవాణా చేయబడుచు డెడి వస్త్రముల సరకు ఒక భారతీయ కంపెనీ ద్వారా రవాణా చేయబడుచున్నది. ఆ కంపెనీ తాలూకు వర్తక ప్రముఖుడు యిలా తెలియచేశాడు. ఇండియానుంచి టిబెట్టుకు పోయేటటువంటి బట్టల సరకునకు కమ్యూనిస్టు చైనా ప్రభుత్వము నూటికి 25 వంతు చొప్పున సుంకము విధించుచున్నది. ఈసుంకమును రొక్కరూపంగా యివ్వడానికి వీలులేదు, వస్తురూపంగానే యివ్వాలి. 4 బేళ్ళ బట్టలు తీసికొని పోయేవాళ్ళు అందులో ఒక బేలు సరకును సుంకంగా యిచ్చివేయాలి. లాహియానుండి టెయఖండోమీదుగా "ఖాం" పట్టణానికి పోయే సరకులకు యీరీతిగా సుంకం విధిస్తున్నారు.

చైనా - టిబెట్టు ఒడంబడికమీద సంతకము చేయుటకై ఇటీవల టిబెట్టు మంత్రియైన కాలోన్ వాంగోడుగారు పెకింగు నగరానికి వెళ్లి తిరిగి టిబెట్టుకు వచ్చారు. అక్కడ పెకింగునగరంలో జరిగిన సంప్రతింపులను తర్జనలను వాంగోడుగారు టిబెట్టు జాతీయ అసెంబ్లీ సభకు (సాంగ్రూచెంపోకు) నివేదిస్తారు. ఈ అసెంబ్లీసభవారు ఆలిషయములను పరిశీలించుదురు నివేదిస్తారు.

రాజేన్‌బాబు తిరుగు ప్రయాణం

బొరంగాబాదు, సెప్టెంబరు 3: హైదరాబాదు సంస్థానంలో 5 రోజుల పర్యటన ముగించుకొని డాక్టరు రాజేంద్రప్రసాదుగారు ఇవాళ ఉదయం తిరుగుదారిపట్టి జాగపూరుకు బయలుదేరారు. విమానాశ్రయంవద్ద ముఖ్యమంత్రి వెల్లోడీ ప్రభృతులు రాజేన్‌బాబుగారిని ఉచితమర్యాదలతో సాగనంపారు.

వాగపూరు, సెప్టెంబరు 3: అధ్యక్షులు రాజేంద్రప్రసాదుగారు ఇవాళ ఉదయం 10 గంటలకు హైదరాబాదు నుంచి సొంత విమానంలో ఇక్కడికి వచ్చిచేరారు. గవర్నరు నుంగళవాసు పట్టాభిసాగారూ, ముఖ్యమంత్రి పండిత రవిశంకర శుక్లాగారూ విమానాశ్రయంవద్ద వారికి స్వాగతమిచ్చారు.

రాజేన్‌బాబుగారు ఇవాళ మధ్యాహ్నం వార్ధాకు బయలుదేరారు. రేపటిదాకా అక్కడనే ఉంటారు. 5-వ తేదీకి ఢిల్లీకి చేరుకొంటారు.

'కాశ్మీర్ నుపాకిస్థాన్ ముట్టడిస్తే సరిహద్దు పఠాన్లు పాల్గొనరు'

కరాచీఅసత్యప్రచారాన్ని ఖండిస్తూభారతఫక్తూన్ సభాధ్యక్షుడు మౌలానా మహమ్మద్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: "కాశ్మీర్‌పై పాకిస్థాన్ యుద్ధం ప్రారంభిస్తే, దాని లోపల సరిహద్దు రాష్ట్ర ఫక్తూన్లు పాల్గొనరు. ఫక్తూన్లు పఠాన్ స్థాన్ స్థాపనకు పోరాడుతున్నారు. తమకు ఫక్తూన్లు తోడ్పడతారని పాకిస్థాన్ చెప్తున్న ప్రచారము శుద్ధ అబద్ధము," అని అ. భా. ఫక్తూన్ తీర్గా (సభ) అధ్యక్షుడు మౌలానా మహమ్మద్ అక్బర్ గారు నేడు ఇక్కడ ప్రకటించారు.

ఫక్తూన్‌స్థాన్ జాతీయదిన సందర్భాన ఫక్తూన్‌స్థాన్ జిర్గావారు చేసిన విందులో మౌలానా అక్బరుగారు ఉపన్యసిస్తూ, భారత సోదరులను చర్చలనుండి విడుదలచేసి, తరువాత పరిస్థితి నిర్ణయాన్ని ఎదుర్కొనాలని పాకిస్థాన్ ప్రభుత్వాన్ని సవాలు చేశారు. "పఠాన్లు తోడ్పడతారని పాకిస్థానును బెదిరించకండి, పాకిస్థాను ప్రభుత్వము భారత్ పోవులను వాళ్ళ స్వాతంత్ర్యము, వక్కడికి బట్టిన అక్కడికే వదిలి స్వాతంత్ర్యము యిచ్చి పఠాన్లు స్వతంత్ర పక్తూనిస్థాన్ స్థాపనాశక్తులుగా నున్నారో లేదో జనవాక్యం ద్వారా నిర్ణయించడానికి ఛాయపడినూ ఏదు." అని మౌలానా అక్బర్ గారన్నారు.

భారతసమాఖ్యలోనికి అస్సాన్ రాయి దారి నజస్థాన్‌ఖాన్ గారు ఫక్తూన్, జర్గాకు సందేశం పంపుతూ ఫక్తూన్ న్యాయి సమ్మతిమును ఆశియాలను ఐక్యరాజ్య సమితివారు సఫలం చేస్తారనే ఆశ వెలిబుచ్చారు.

'కాశ్మీరుదిన' సభలు

బొంబాయి, సెప్టెంబరు 2: హిందూమహాసభ స్థానికశాఖవారు కాశ్మీరు దిన సందర్భమున నేడు నగరమందలి అనేకభాగాల్లో సభలు జరిపారు. 'పాకిస్తానీ సైనికులను కాశ్మీరునుండి వెళ్ళగొట్టాలి' అని కోరతీర్మానాలు. ఉపన్యాసాలు ఈ సభలలో జరిగినవి. కాశ్మీరు పీఠ్యానును ఐక్యరాజ్యసమితి నుండి ఉపసంహరించుకోవాలని, ఆక్రమిత భూభాగము నుండి వెళ్లిపోవలసినదిగా పాకిస్తానుకు అంత్యనిదేశం పంపాలని దాదర్‌లో జరిగిన గొప్పసభ తీర్మానించింది. ఉదయం చాలా ఉత్సాహంగలుగు నగర వీధులనుండా కౌపతీ పముద్రతీరానికి వెళ్లినవి.

మహాసభ అనుచరుల రక్త ప్రమాణాలు

లక్నో, సెప్టెంబరు 3: హిందూ మహాసభవారు నేడు ఇక్కడ 'కాశ్మీరుదినం' జరిపారు. 'కాశ్మీరును రక్షిస్తాము' అని 500 మంది రక్తంతో ప్రమాణాలు చేశారు. భారత దేశము స్వతంత్రంగా వుండవలసి వచ్చినదే కనుక రాజ్యం పేర ముస్లిములను సంతృప్తి పరిచే విధానాన్ని మానాలని హిందూమహాసభ కార్యదర్శి పభ్యకు శ్రీ బ్రజేశ్ గారు నేటి సాయంకాలం ఒక సభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

మద్రాస్, విశాఖపట్నాలలో ఎక్కువధరకు గోధుమ విక్రయం

విషయాన్ని భారతప్రభుత్వం పరిశీలిస్తున్నదని పార్లమెంటులో తిరుమలరావుగారి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: "భారత ప్రభుత్వం వారి అనుమతి నుండుగా పొందకుండా 1951 సం॥ ఆగస్టు 12 వ తేదీనుండి మద్రాసు ప్రభుత్వంవారు మద్రాసు, కోయంబుత్తూరు, మధురా, విశాఖపట్నాలలో గోధుమ చిల్లరధరలను పెంచారు. ఈ విషయం భారత ప్రభుత్వంవారి విచారణలో వున్నది." ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ తిరుమలరావుగారు నేడు పార్లమెంటులో శ్రీ పిళ్ళాస్వామిగారి ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు" సంస్కరింపబడిన భారత ప్రభుత్వంవారి నల్పితీర్మానం 1951 సం॥ జనవరి నుండి అమలులో వున్నది. ఈ పథకాన్ని అనుసరించి పైన ఉదహరించిన వాళ్లు నగరాల్లో భారత ప్రభుత్వం నిర్ణయించిన ధరలను మించకుండా చిల్లరగా గోధుమలు కొన్నప్పుడే భంగాంతరాలనుంచి వచ్చిన గోధుమలను పల్చిడ్డో ధరలకు సప్లయిచేయవీలవుతుంది. అని శ్రీ తిరుమలరావుగారు వారి పూర్వకంగా సమాధానమిస్తూ చెప్పారు.

(2 వ పేజీ చూడుడు)

సూయజ్ వివాద: ఈజిప్టుకు అరబ్ సమితి మద్దతు

భద్రతామండలి ఆదేశం అంతరంగిక విషయాలలో జోక్యమేననితీర్మానం

అలెగ్జాండ్రియా, సెప్టెంబరు 3: సూయజ్ కాలువ తగాదాలో ఈజిప్టు ప్రభుత్వాన్ని అరబ్ దేశాలన్నీ సంపూర్ణంగా బలపరచాలనీ, ఇజ్రేల్ మీద ఆర్థిక దిగ్బంధం మరింత కట్టుదిట్టంచేసి అక్కడికి ముఖ్యంగా పెట్రోలు వెళ్లకుండా చూడాలనీ, అరబ్‌లీగు రాజకీయసంఘం గతరాత్రి ఒకతీర్మానంచేసింది.

సూయజ్ కాలువగుండా నౌకాకలహాల నిర్బంధాలు విధించడం విరమించవలసిందని ఆదేశిస్తూ భద్రతామండలి తీర్మానం చెయ్యటం ఒక స్వతంత్ర రాజ్యంయొక్క ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవడం తప్ప మరోటి ఏమీకాదనీ, ఈ తీర్మానంలో భద్రతామండలి ఈజిప్టుయొక్క ఆత్మరక్షణ అధికారాన్నికూడా అపహరించింది అయిందనీ, అరబ్‌లీగు రాజకీయసంఘం ఉద్ఘాటించింది. ఈ తీర్మానం ప్రపంచశాంతికి దోహదం చేసేదిగా లేదు. ఐక్యరాజ్యసమితి ప్రణాళికకి ఇది విరుద్ధంగా వుంది. అని అరబ్‌లీగు రాజకీయసంఘం స్పష్టం చేసింది.

భద్రతామండలి సూయెజ్ కాల్వతిగా దాని విషయమై తీర్మానం చేసినప్పుడు రష్యా వోటింగులో పాల్గొనకపోవడం చాలా నీతిగా వున్నదని ఆజ్జంపాషా వ్యాఖ్యానించాడు.

ఈజిప్టు మంత్రివర్గ చర్చ

కైరో, సెప్టెంబరు 3: భద్రతామండలి తీర్మానం గురించి ఈజిప్టు మంత్రివర్గం ఈవేళ చర్చించింది. ఈచర్చల అనంతరం విదేశాంగమంత్రి మహమ్మద్ సాలే ఎల్ దిన్‌షాపా పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, ఈజిప్టు కోరికలను నెరవేర్చవలసి కాలం, ఐక్యరాజ్యసమితి తమకు ఇలాంటి అవకాశాలేమీ చెయ్యడానికి వల్లకాదని అయన అన్నాడు.



గంటల పంచాంగం

ఖర సం॥ భాద్రపద శు॥ తృతీయ
1951 సం॥ సెప్టెంబరు 4 మంగళవారం
మం॥తృతీయ సా 6-21 పూర్వా సా 5-7
వర్జ్యం రా 1-5 ల 2-41 కు.
శు॥ దనితి సెప్టెంబరు 5 బుధవారం
బు॥దనితి సా 5-29 చిత్రసా 5-0వర్జ్యం
రా 10-29 ల 12-3 కు. నివాయక చవితి.

ఆంధ్రపత్రిక

ఒడలేయని యెనిరిలిని పరవడ,
ఉపయమ తన మనంబున కగు ఆ
నొదంబు పనిపేయుటనికి పరాయణము
పరమధర్మవశముల కైవడ (మహాభారతము)

ఖర సం॥ భాద్రపద శు॥ తృతీయ
మంగళ వారం

శాన్‌ఫ్రాన్సిస్కో సభ

ఇవాళ శాన్‌ఫ్రాన్సిస్కోలో సమావేశమౌతున్న రాజ్యాలు, రష్యా, రష్యా ఉపగ్రహ రాజ్యాలు వినా, అమెరికా తయారుచేసిన జపాన్ శాంతి ఒడంబడికను ధృవపరుస్తవనడానికి సందేహంలేదు. అమెరికాకు అలాంటి సందేహం ఉంటే అసలు ఈసమావేశాన్ని ఏర్పాటుచేసి ఉండేది గాదు. ఈ ఒడంబడిక అమలు జరగడానికి కావలసిన కనిష్ట సంతకాలను అమెరికా ఏపరిస్థితుల్లో అయినా సంపాదించగలదు. అయితే రష్యా, రష్యాఉపగ్రహ రాజ్యాలు, చైనా, ఇండియా, బర్మాలు ఆమోదించని ఒడంబడికవల్ల ఎంత ప్రయోజనం ఉంటుంది అన్నది సందేహాస్పద విషయమే. ఇతరులు ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా అమెరికాకు కావాల్సింది జపాన్ అంగీకారమే. అమెరికా ఎలాంటి ఒడంబడికను తయారుచేసినా జపాన్ అంగీకరించక తప్పదు.

అయితే వర్సేల్సు సంధిని జర్మనీ అంగీకరించి ఉండలేదా? ఒడంబడికను తయారుచేసేవారికి మున్ముందు రాగల ప్రమాదాలను, ప్రయోజనాలను విచారించేందుకు అవకాశం ఉండదు. తక్షణ ప్రమాదాలు, వాటి నివారణోపాయాలు ఇవే వారికి ప్రధానంగా కన్పిస్తవి. ఏ పరిస్థితుల్లోనూ జర్మనీ, జపాన్‌ల పునరాయుధ ధారణను నమ్మతింపరాదని మిత్రరాజ్యాలు యుద్ధం సాగుతూ వున్నప్పుడు తీర్మానించుకున్నవి. వచ్చేమరాజ్యాలు ఇప్పుడు జర్మను ప్రజలు ఎంత ప్రతిఘటించినా, జర్మనీ తిరిగి ఆయుధ ధారణ చేయాలని, ముందు జరుగబోవు సోవియట్ రష్యా దురాక్రమణ ప్రతిఘటనకు ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికలో చేరాలని పట్టుబడుతున్నవి. పునరాయుధ ధారణవల్ల జర్మనీ ఆర్థికస్థితి పూర్తిగా శిథిలమై పోతుందని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నెత్తినోరుపెట్టుకొని మొరపెట్టుకున్నది. జర్మనీ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేందుకు అవసరమైన ఆర్థికసహాయం చేయడానికైనా అమెరికా సిద్ధపడిందిగాని, పునరాయుధ ధారణ కార్యక్రమం విరమణకు మాత్రం అంగీకరించలేదు.

దూరప్రాచ్య వ్యవహారాల్లోనూ అమెరికా విధానం ఇలాగే ఉంది. జపాన్‌లో తన సైన్యాల్ని ఉంచి, ఇతరత్రా సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకుంటేగాని దూరప్రాచ్యంలో రష్యా దురాక్రమణను ప్రతిఘటించలేమని అమెరికా అనుకుంటోంది. ఇందువల్ల ఒక్క విషయం స్పష్టమౌతున్నది. అమెరికా-రష్యాలకు యుద్ధమే తప్పనిసరి అయ్యే పక్షంలో రష్యాకు ప్రతికూలంగా తన సహాయం అసియా రాజ్యాలు యుద్ధం చేయరని అమెరికా గ్రహించింది. ఆర్థికంగానూ, ఇతర విధాల పూర్తిగా తన అదుపుఆజ్ఞల్లో ఉన్న దేశాలు గాక మరి ఏ ఇతర దేశాన్నీ అమెరికా నమ్మలేకుండావుంది. ఈ పరిస్థితికి అమెరికా విధానమే కారణం.

హఠాత్తుగా, అమెరికాకు ప్రజాస్వామిక ప్రపంచ నాయకత్వం లభించింది. ఆ నాయకత్వాన్ని నిలబెట్టుకోడానికి అమెరికాకు ఏంచేయాలో తెలియడంలేదు. తన విధానాన్ని శంకించినవారందరూ, తన చర్యలను ప్రశ్నించిన వారందరూ తన నాయకత్వాన్ని అంగీకరించడంలేదనే అనుమానం అమెరికాను వేధిస్తున్నది. అంతేగాదు; అలాంటివారంతా తనకు ప్రతికూలంగా, రష్యా పక్షం చేరారని అమెరికా భయం. ముఖ్యంగా భారతదేశం విషయంలో అమెరికా వైఖరి ఇదే విధంగా ఉంది. ఆసియాలో అమెరికానాయకత్వంపై భారత దేశం తిరుగుబాటును లేవదీస్తున్నదనీ, భారత ప్రభుత్వ విధానం దూరప్రాచ్యంలో రష్యా, చైనాలకు విశేష బలాన్ని చేకూరుస్తున్నదనీ ట్రూమాను ప్రభుత్వ అభిప్రాయం. బర్మా, ఇండోనీషియా మొదలైన దేశాలు జపాను శాంతి ఒడంబడికను అంగీకరించకపోవడానికి భారత దేశమే కారణం అని వీరి నమ్మకం.

అమెరికా అనుమానాలు, నమ్మకాలు అన్నీ నిరాధారం అని జపాను శాంతి ఒడంబడికపై భారత ప్రభుత్వం ప్రకటించిన శ్వేతపత్రం స్పష్టం చేస్తున్నది. అమెరికా ఆదేశాలను భారతదేశమే కాదు, ఏ దేశంకూడా సుగ్రీవాజ్ఞగా శిరసా వహించలేదు. దాదాపు రెండుమూడు వందల సంవత్సరాలు బానిసత్వాన్ని అనుభవించి ఇప్పుడే స్వాతంత్ర్యాన్ని పొందిన అసియా రాజ్యాలు పాశ్చాత్య దేశాల విధానాలను శంకించడంలో అసహజమైన దేమీ లేదు. పాశ్చాత్య దేశాల ప్రతిపాదనలను గుడ్డిగా అంగీకరించడం ఎన్నటికీ జరగదు. ఇందుకు తగ్గట్టుగా అమెరికా ఆర్థిక సహాయ కార్యక్రమాన్ని పరిశీలిస్తే యావత్ప్రపంచం తన్పై ఆధారపడేటట్లు చేసుకోవడమే అమెరికా లక్ష్యం అయినట్లు స్పష్టమౌతుంది. ఈ పరిస్థితిని భారతదేశమేగాదు; కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొంది, ఆ స్వాతంత్ర్యాన్ని ప్రాణప్రదంగా రక్షించుకోదలచిన ఏ దేశమూ ఈ విధానాన్ని అంగీకరించదు. పాకిస్తాన్‌లాటి దేశాలు స్వాతంత్ర్యసముపార్జనకు ఎలాటి త్యాగాలు చేసి ఉండినందున వాటికి స్వాతంత్ర్యంవిలువ తెలియకపోవడంలో ఆశ్చర్యం లేదు. అలాంటిదేశాలు అమెరికా గీచినగీటు దాటక సోవ్‌ఖంలో ఎంత ఏడు లేదు. శాన్‌ఫ్రాన్సిస్కోలో జపాన్ శాంతి ఒడంబడికను ధృవపరచే ఆసియా రాజ్యాలన్నీ ఈ లెక్కతప్పకి చెందినవే. అంచేత నే దాదాపు ప్రపంచ జనాభాలో సగభాగానికి ప్రాతినిధ్యం వహించిన రాజ్యాలు ఈ ఒప్పందాన్ని అంగీకరించలేదు.

వాణిజ్య పంటలపై పన్ను

బిల్లులో సవరణ : రివెన్యూ మంత్రి వివరణ

మదరాసు, సెప్టెంబరు 3: రెవిన్యూ మంత్రి శ్రీ సీతారామ రెడ్డిగారు నేడు అసెంబ్లీలో మదరాసు రైతువారీ అదనపు అసెస్‌మెంటు బిలును ప్రతిపాదించి 15 మంది అసెంబ్లీ సభ్యులు 8 సవరణ కవున్సిల్ సభ్యులతో కూడిన సెలెక్టుకమిటికి నివేదించుటకు కవున్సిల్ ఆమోదం బడయవలెనని కోరారు. అసెంబ్లీనుండి సభ్యులుగా నియమించవలసినవారి పేర్లను స్పీకరుకు ఇచ్చారు.

రెవిన్యూమంత్రి ప్రతిపాదనను వివరిస్తూ ఇట్లనెప్పారు:- ప్రస్తుతపు శిస్తులు ఆహారపంటలవల్ల వచ్చే ఆదాయమునుబట్టి నిర్ణయించబడ్డాయి. ఆహారపంటలమీదకన్న వాణిజ్య పంటలు లోటులవల్ల ఆదాయం ఎక్కువ వస్తుంది. 1951 జనవరిలో టోకుధర సూచిక సమసంచి 674 గ వుంది. ఆహారధాన్య ధరలు 363 పాయింట్లు వుంది. 1939-51 మధ్య వాణిజ్యపంటల విలువ బాగా పెరిగింది. కొన్నింటి ధర 10 రెట్లుకూడా పెరిగింది. మిరియాల ధర యుద్ధాత్పూర్వంకన్న 40 రెటు పెరిగింది. సెటిల్ మెంట్లు జరిగినప్పుడు వాణిజ్యపంటలమీద శిస్తు పెంచలేదు. భూమిశిస్తు సంస్కరణల సంఘంవారు పీనిపైశిస్తు పెంచవచ్చని శిఫార్సు చేశారు. భూమిశిస్తులో క్రమాభివృద్ధి విధానమును అవలంబించాలని సూచించి రు 150 ల శిస్తు చెల్లించే పెద్ద కమతాలమీద సర్‌ఛార్జి వేయాలని శిఫార్సు చేశారు. రాష్ట్ర ప్రస్తుత ఆర్థికస్థితిని బట్టి ఇప్పుడు ఈ బిల్లు తీసుకొనిరావలసివచ్చింది.

అవసరాలు ఎల్లావున్నా ప్రభుత్వం కాసవ సభ్యులు, పత్రికలు ప్రజల విమర్శలు దృష్ట్యా బిల్లులో కొన్ని ముఖ్యమైన మార్పులు చేయుటకు ప్రభుత్వం నిశ్చయించి సెలెక్టుకమిటి దశలో మార్పులు చేయదలచింది. అందులో ముఖ్యమైంది పెద్దకమతాలమీద సర్‌ఛార్జి విధింపును విరమించుకొనుట ఒకటి. ధరలనుబట్టి శిస్తు ప్రమాణములు జరుగువరకు సర్‌ఛార్జి విధించుట న్యాయంకాదని అభిప్రాయపడ్డారు.

బిల్లులో జరిగిన మార్పులు

వాణిజ్య పంటల విషయంలోపన్నుండి కొన్ని మినహాయింపులు పెట్టుకొన్ని రకముల పంటలను మినహాయించుటకు ప్రభుత్వం నిశ్చయించింది. చెరుకుతోటలు, కొబ్బరి, నిమ్మజాతి పళ్లు, చెరుకు, పసుపుమీద రూపాయికి రూపాయి బదులు, రూపాయికి 0-12-0 పన్నులు వేయదలచారు. ద్రాక్షతోటలు, ఉల్లిపాయలు, మామిడితోటల మీద పన్ను వుండదు. అరటితోటల మీద రూ. 1 కి 0-8-0 పన్ను విధిస్తారు. ప్రతిమీద పన్ను తీసివెస్; మిరియాలు, పొగాకుమీద పన్ను యకరానికి రూ. 10 లనుండి రు 5 లకు తగ్గిస్తారు. ఏలకులు, కాఫీ, టీలమీద పన్ను య. 1 కి రూ. 8 ల నుండి రూ. 1-0-0 కి, వెరుశెనగమీద పన్నును అపజేతీసేస్తారు. వక్కల మీద రూపాయికి 0-8-0 పన్ను వేయదలిచారు. రైతుకు సహాయం చేయు ఉద్దేశ్యంతోనే ఈ తగ్గింపులు చేయబడినవి.

చిన్నకమతాలవారికి సహాయంగా కొన్ని మినహాయింపులు ఇచ్చుటకు కూడా ప్రభుత్వం నిశ్చయించింది. ఏకమతంలోనైనా 4 గవ వంకు వాణిజ్య పంటలు వేసిన 3 ఎకరాల వరకు మించకుండా అట్టి పంటలపై పన్ను వుండదు. ఇందువల్ల చిన్న భూస్వామికి లాభంగల గలదు.

క్లాజు 5 వల్ల ప్రభుత్వమునకు మినహాయింపులను నిర్ణయించే అధికారం వుంది, ఈక్లాజు క్రిందకొంతగాని పూర్తిగానాని పంటలు వేసినప్పుడు మినహాయింపు ఇచ్చే అధికారం వుందని చెప్పి ప్రతిపాదనను ఆమోదించవలసిందని కోరారు.

యీ క్రింది 16 మంది అసెంబ్లీ సభ్యులను జాయింటు సెలెక్టు కమిటీలో నియమించాలని మంత్రిగారు సూచించారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా, రెవిన్యూ మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డి వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బి. శెట్టి, ఆర్థికమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి శ్రీయుతులు పి. కందస్వామి గౌండరు, వి. అనంతాచారి యస్. యస్. వరదాచారి గుంటూరు పరిసింహారావు. వి. యం రామస్వామి మొదల్యారు, కె. రాజారావు కోటారి, ఆటాడ్లా, రజాఖాన్, మజీద్ బి. యస్. మూర్తి, యం. పి దామోదరన్ గార్లు.

భూమిశిస్తు వసూలుగూర్చి ఆక్షేపణ

శ్రీ కె. వి. విశ్వనాథంగారు అశాంతి నుండి జరుగుచున్న భూమిశిస్తు వసూలు శాసనాధికారం బట్టి జరగరాదని యే పన్నుయైనా శాసనాధికారం లేక వసూలు చేయ వీల్లేదని రాజ్యాంగంలో నిర్ణయించబడియున్నదని ఆక్షేపణ తెలిపారు. భూమిశిస్తు వసూలు ఆచారముగా వసూలు అగుచున్నప్పటికీ అందుకు శాసనాధికారం లేదంటున అట్టి వసూలు అక్రమమైందిగా పెంచవలసి యుండు వని కూడా అన్నారు.

లాకాబా మంత్రి శ్రీ మూనవగారన్ గారు భూమిశిస్తు యిచ్చవరకునుండి అధికారబలముతో ఆచారముగా వసూలు చేయడం జరుగుతున్నదని అట్టి వసూళ్లు ప్రాచీనం. ఆచారమే బలము నొసగుచున్నదని అన్నారు. ప్రస్తుతబిల్లులో తలపెట్టిన అదనపు పన్ను నిమిత్తం కొత్తశాసనమే చేస్తున్నందున దానికి శాసనాధికారం లేక్కక యుండగలదని బదులు చెప్పారు.

స్పీకరు పాయింట్ ఆఫ్ ఆర్డరు విషయం తమ తీర్పు కొనసగుచూ ఆచారముగా అనుసరించి అనులలో నుండే పన్నులు శాసనాధికారం బడసిన పన్నులు అని రెండు రకాలున్నాయని భూమిశిస్తు మొదటి రకము క్రింది రాగలదని తెలిపి శ్రీ విశ్వనాథంగారి ఆక్షేపణను నిరాకరించారు.

ముత్తయ్య చెట్టియారుగారు :— "వాణిజ్యపంటల పన్నుల బిల్లును పూర్తిగా ఉపసంహరించుకోవడం ఉత్తమమైన పని. నేనుకేనగ, ప్రతి మెట్టపంటలు అంటే పన్ను ఉన్న వాటిలో కొన్ని మెట్టపంటలు ఉన్నవి. రబ్బరు పరిశ్రమ దెబ్బ తిన్నది. దానిపై పన్ను వయ్యారాదు. తేయాకుపై తక్కువవరేటు పన్ను పెట్టడం న్యాయం. ఉల్లిపాయలను, మామిడిపండ్లను వదిలివేస్తే అరిటి పళ్లను, కాయలను వదలివయ్యాలి. అన్నం తక్కువైన ఈ కోజల్లో అరిటిపళ్లు తిని బ్రతికేవాళ్లు ఉన్నప్పుడు అరటిపళ్లపై పన్ను వయ్యారాదు. ప్రభుత్వం నిబంధనలు తియారు చేసి అధికారం కలిగిఉన్నారు. ఈ నిబంధనలను సభవారికి నివేదించవలసి ఉంటుంది. ప్రభుత్వంవారు ఇంతవరకు అంగీకరించకపోవటం విచారకరం."

స్పీకరు:-నిబంధనలను సవరించడం అవసరమని నేను భావించాను. భారత పార్లమెంటు నిబంధనలు జాగ్రత్తగా మాస్లో మార్చుచేసి పూర్తి చేశారు. మన శాసనసభ ఈసారి సమావేశం తెపటితో అయిపోతుంది. అక్కడ బిలులో మళ్ళీ వాగ్గయిదురోజాలకన్న హెచ్చు సమావేశం కాదు. ఈ విషయాన్ని ఈ సభవారు ఒక కమిటీకి పంపి పునర్విమర్శ చెయ్యవచ్చు గాని వచ్చే సభవారికి వదలివయ్యటం మంచిది. సభవారు ఒక కమిటీకి నిబంధనలు చేసే అధికారం ఇచ్చినప్పుడు పార్లమెంటుకు వారు మళ్ళీ నివేదిస్తారు. ఇక్కడ గూడ అల్లాంటి నిబంధనలు మార్చాలి. కాని ఇప్పుడు అవకాశం లేదు.

ముత్తయ్య చెట్టియారు : పన్నుల తాలూకు నిబంధనలు ప్రభుత్వంచెసి సభవారికి నివేదించటం అవసరం.

కె. వెంకటప్పయ్యగారు : ఈ పన్నుల బిల్లును తేవడానికి ఇది సమయం కాదు. సుబ్రహ్మణ్యం కమిటీ నివేదికను పూర్తిగా ఆలోచించక అందులో కొన్ని హంగాలను తీసుకొని పన్నులు వయ్యడానికి ప్రభుత్వం పూనుకోవడం ఆశ్చర్యకరం. రైతుస్థితి అదనపు పన్ను వయ్యడానికి తగిన విధంగాలేదు. మన రెవెన్యూమంత్రి పూర్వం భూమిని బట్టి పన్ను వెయ్యాలన్నారు. పంటలవారీ పన్నువల్ల అవినీతి పెరగడం, రైతుకు బాధ పెరగడం తప్ప ప్రయోజనం లేదు. పంటవారీ పన్ను విషయం ఎంతో పరిశీలనచేసి యే భూమి ననుసరించి పన్ను విధానాన్ని పూర్వ ప్రభుత్వం నిర్ణయించారు. అందువల్లనే పెట్ట భూమిపై రెండో పంటపై పన్ను వెయ్యలేదు. మలబారు, దక్షిణకానరాను ఈ బిల్లు నుంచి మినహాయించాలని భూమిసంస్కరణ సంఘంవారి శిఫార్సును మంత్రిగారు సిరసావహించాలి. పన్ను వయ్యాలన్నంతవరకు స్వీకరించారుగాని మినహాయింపులు ఇవ్వాలన్నచోట సంస్కరణ సంఘంవారి శిఫార్సును లక్ష్యం చేశారుగారు. రైతుపై ఇప్పటికే అపారమైన పన్ను భారం ఉంది. చెరుకు, దొపసిలి పంటలకు పన్ను హెచ్చుగా నే వసూలు చేస్తున్నారు.

నీటి తీరువాపన్ను హెచ్చుగానే ఉంది. ఈ కొత్త పన్నులో చూపిన మినహాయింపువల్ల పేదరైతుకు హింసవస్తుంది. కళా వెంకట్రావుగారు మంచి కాసనము సే - నియంత్రృత్వాధికారాలతో 3½ ఏండ్లక్రితమే ఈ సభలో తెచ్చినప్పుడు ప్రభుత్వం తయారుచేసి నిబంధనలు సభవారికి నివేదించాలని నేను చెబుతూవచ్చాను. ఇందునిమిత్తం చేయవలసిన సంస్కరణలకు ఒక సంఘాన్ని నియమించాలని కోరుతున్నాను.

పన్ను చెల్లించలేనివారికి జెయిలు, జరిమానాకూడా మొదటిసారిగా ప్రవేశపెట్టారు. నేనేనుక వాగను శాసనుణ్ణయితే ఈ పద్ధతిని చాలా గర్హించేవాణ్ణి.

మంత్రి మాధవమేనన్ : మీ భాష కేమీ కొదవలేదు.

విశ్వనాథంగారు: భాషకు కొదవలేకపోతే మంత్రిగారికి నిబంధనల కొదవలేదు. ప్రభుత్వంవారు ఏమి చెయ్యదానికైనా సర్వాధికారాలు తీసుకోవడం ఉచితంగాదు."

సి. ఎం. కొశారీగారు:- "ఆహార పంటలకు, వాణిజ్య పంటలకు ఈ విభజన చెయ్యడం సబబుగాదు. కొబ్బరికాయ, టీ, కాఫీలపై పన్ను తుదకు వాడుకదారు నెత్తినే పడుతుంది. ప్రతిపాదకులు ద్విజిహ్వులు. వారికి రెవెన్యూ మంత్రివారి కొత్తికమంత్రి ఒకప్రక్క వ్యవసాయదారుని రక్షించాలంటారు. మరోవంక పన్నులు వేస్తూ వుంటారు. వ్యవసాయదారుపై ప్రస్తుతం కొత్తి పన్ను వెయ్యడం మహాపరాధం."

శ్రీ సి. వరదరావు:-"ఈబిల్లు ఎందుకు తెస్తున్నారో, పన్నులు ఎందుకు వేస్తున్నారో వారి ఉద్దేశ్యంలో తెలుపుతారా. ఆహార పంటలకు, వాణిజ్య పంటలకు విభజన చూపడం రాజ్యాంగం అమతిస్తేనో లేకో మారాలి. ఇప్పుడు పన్ను వెయ్యడం చాలా తేలం అనిరుద్ధిగా:- 'వాణిజ్య పంటలపై పన్ను వెయ్యడానికి సమయంకాదు. ప్లానింగు కమిషను నివేదిక, గ్రామ సంస్కరణల నివేదికపూర్తిగా పరిశీలనకుండా పన్నులు తీసుకురావడం సవ్యంగాదు."

అంతటితో సభవారు ఫలహారాలకు లేచారు.

ముస్లిమేతరులపై యుద్ధపు పన్ను

పాకిస్తాన్‌ను అడిగి తెలుసుకుంటామని గోపాలస్వామి అయ్యంగారి ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 3: ఇండియా పాకిస్తాను వ్యవహారాల మంత్రి యస్. గోపాలస్వామి అయ్యంగారు హెచ్. వి. కామతు గారికి యీ క్రింది రీతిగా సమాధానం చెప్పారు. "తూర్పు పాకిస్తానులోని మహమ్మదీయేతర నివాసులపై తూర్పు పాకిస్తాను ప్రభుత్వము సమర సంకల్పమును చున్నదనే వార్తల విషయమై పాకిస్తాను ప్రభుత్వమును అడిగి తెలిసికొంటాను. ఈ విషయమై ఇండియా ప్రభుత్వమువకు అధికారరీత్యా తెలియ వచ్చిన వివరాలు ఏమీన్నీ లేవు.

తూర్పు పాకిస్తానులో మహమ్మదీయేతరులపై సమర సంకల్పమును తూర్పు పాకిస్తాను ప్రభుత్వం విధించి వసూలు చేయడం 8-4-50 నెహ్రూ-లియాకత్ ఒడంబడికకు ప్రత్యక్ష విరుద్ధ చర్యగా, నున్నది. గనుక యీ విషయమై యిండియా పార్లమెంటులో జరుగునా చర్చించవలసి యున్నదని హెచ్. వి. కామతుగారి విరామతీర్మానమును ప్రతిపాదించుటకు అనుమతి కోరిరి. అందుమీదట మంత్రి గోపాలస్వామి అయ్యంగారు పైరీతిగా సమాధానమిస్తూ యిలా అన్నారు: యీతీర్మాన ప్రతిపాదనకై యింతకంటె ముందుగా నోటీసు యిచ్చియున్నట్యయితే బాగుండేది. ప్రధాన మంత్రి నెహ్రూగారు కూడా హాజరు లేరు. ఈవిషయమై తెలిసిన దరియాపులు ప్రభుత్వంచేసిన పిమ్మట సమాధానమివ్వగలరు. మంత్రి గోపాలస్వామి అయ్యంగారు చెప్పిన విషయమును పురస్కరించుకొని యీవిరామతీర్మానమును ప్రతిపాదించవలసిన అగత్యం కన్పించడం లేదని పార్లమెంటు అధ్యక్షులు అన్నారు. ఈ విషయమును గురించి ఒకసభ్యుడు ప్రశ్న వేసి యున్నాడు. ఈ విషయమై దరియాప్తు జరిగిన పిమ్మట ప్రభుత్వానికి సంజాయిషీ లభించిన పిమ్మట ఆప్రశ్నకు సమాధాన మివ్వబడు నన్నారు.

పాకిస్తాన్‌లో సమరసంకల్ప సూలు

కలకత్తా, సెప్టెంబరు 1: తూర్పు పాకిస్తానులో నివసించుచున్న మహమ్మదీయే తరులకు ప్రజలబద్ధ నుండి పాకిస్తాను ప్రభుత్వపు యుద్ధ ఋణ నిమిత్తమై "సమర సంకలమును" తూర్పు పాకిస్తాను ప్రభుత్వము వసూలు చేయుటకు ఆరంభించింది. ఈ సమర సంకలం చెల్లించలేక, తూర్పు పాకిస్తాను నుండి కొన్నివేలమంది హిందువులు పారిపోవుటకు సిద్ధంగా ఉన్నారు. ఈ విధంగా కొందరీకుల సంఖ్య అంతికంటకు హెచ్చుగల సూచనలు కన్పిస్తున్నాయి. ఒక్కొక్క కుటుంబము రూ 100 మొదలుకొని రూ 10,000 వరకు యీ సమర సంకం చెల్లించాలని విధిస్తున్నారు. ఎవరైనా వేదవాళ్లు చెల్లించలేము అన్నట్లయితే, అట్టి వారిని అనేక దురవస్థల పాలు చేస్తామని బెదరిస్తున్నారు. ఆయా ఆసాముల స్థితిని బట్టి యీ సంకపుమొత్తి మును నిర్ణయించడం లేదు. అధికారులు ఎవరిమీద పగబట్టి యున్నారో అట్టి వారికి హెచ్చుగా విధిస్తున్నారు. తూర్పు బెంగాలులోని జిల్లాలయందు ఆయా సర్కిలు ఆఫీసర్లకు సమర సంకలాల జాబితాలు పంపబడినవి. సదరు సంకపు మొత్తాన్ని 15 దినములలోగా చెల్లించాలని ఆయా ఆసాములకు నోటీసులు కూడా జారీ చేయబడుతున్నవి.

'సామర్థ్యంగల ప్రభుత్వంకావాలి'

ప్రజాపార్టీ సభ్యులకు కిద్వాయ్ ఉద్బోధ

మీరట్, సెప్టెంబరు 2: రఫీఅహమ్మద్ కిద్వాయ్ చేరు ఇక్కడ 250 మంది కృషిక్ మజ్దూర్ ప్రజాపార్టీ వర్కర్ల సభలో ఉపన్యసిస్తూ దేశంలో ఇప్పుడు న్యాయమైన, సమర్థమైన ప్రభుత్వ స్థాపన అవసరమన్నారు. పంచితి నెహ్రూగారు సమర్థతగలవాయకుడే. కాని కాంగ్రెసులోను, మంత్రి వర్గంలోను ఆయనను చుట్టుకొనివున్న గజాలు ఆయన్ను అసమర్థుణ్ణిగా చేశారు. తత్ఫలితంగా ఆయన సమర్థంగా ప్రభుత్వాన్ని నడపజాలకుండా వున్నారు; తన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టజాలకుండా వున్నారు' అని కిద్వాయ్‌గారు అన్నారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో ప్రజాపార్టీవారు నిష్కల్మష చరిత్రులను, న్యాయబుద్ధి, ఉత్సాహశీల సంపత్తిగల వారిని మాత్రమే అభ్యర్థులుగా నిలబెట్టుతారని కిద్వాయ్‌గారు ప్రకటించారు.

నేటి సాయంకాలము కిద్వాయ్ గారు లక్నోకు బయలుదేరి వెళ్లారు.

ఢిల్లీవద్ద ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం : 10 మందిమరణం

—(o)—

5 పెట్టెలు బోల్తా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3. షరాన్‌పూర్‌నుంచి షాద్రా వెళ్లుతున్న ఎక్స్‌ప్రెస్ రైలు ఢిల్లీకి 11 మైళ్ల దూరంలో నేటి ఉదయం పట్టాలు తప్పి పడిపోయినందున 10 మంది ప్రయాణీకులు మరణించడమూ, 17 మంది గాయపడిరడమూ సంభవించింది. ప్రయాణీకుల పెట్టెలు రెండు, ఇతర బోగీలు మూడూ తలక్రిందులైనవి. షాద్రానుంచి వెంటనే మరొక రైలును ప్రమాదస్థలానికి పంపారు. చనిపోయినవారిలో 5 గురు పురుషులు, ముగ్గురు స్త్రీలు, ఇద్దరు పసిపిల్లలు

స్వామిజీ ప్రాయోపవేశం: శాసన సభ్యుల ఆందోళన

1 వ పేజీ తరువాయి

శించి యీవిజ్ఞప్తి చేశారు.

ప్రాయోపవేశానికి యిది సమయం కాదని కొందరుచేసిన విమర్శలకు సమాధానం చెబుతూ, కాంగ్రెసు ప్రభుత్వాలకు ఓటు విలువ తెలుసును. ఎన్నికలు సమీపిస్తున్నవి గనుక, యిదే మంచి సమయమని సీతారాంగారు అన్నారు.

స్వామి సీతారాం, వారి అనుచరులు ప్రాయోపవేశ దీక్షపూని యివాళకి 19 వ రోజులు. అందరూ చాలా బలహీనంగా కన్పిస్తున్నారు. డా॥ ఎ. యస్. చలపతి రావుగారు యీ ఉదయం వీరందరినీ పరీక్షించి, ఆందోళన చెందవలసిన పనిలేదని, వయస్యగారి పరిస్థితిమాత్రం ఆందోళన కరంగా ఉన్నదని అన్నారు. పూర్తిగా విశ్రాంతి తీసుకోమ్మని డాక్టరుగారు వయస్యగారికి సలహా యిచ్చారు. స్వామి సీతారాం ఉద్యమాన్ని బలపరుస్తూ సందేశాలు పరంపరగా వస్తున్నవి. పాకాల సుబ్బారావుగారు మరి యిద్దరు 3 రోజుల నుంచి ఉపవాసం చేస్తున్నారు. కొండా వెంకటప్పయ్యగారి కూతుళ్లు కొండా పార్వతిమ్మ ఆమె చెల్లెలు తిలా 100/-లు స్వామీజీకి యిచ్చారు. (స్వ. బి.)

ఎక్కువ ధరకు గోధుమ విక్రయం

(1 వ పేజీ తరువాయి)

ఈ సంవత్సరం అంతటికి సేకరణ లక్ష్యం 40,801 లక్షల టన్నులు లయి వుండ, జూలై ఆఖరువరకు వివిధ రాష్ట్రాలవారు 27,328 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సేకరించారని తెలిపే ఒక ప్రకటనను శ్రీతిరుమలరావుగారు సభవారి బల్లమీద వుంచారు.

పంజాబు, పెప్సూ, తిరువాన్‌కూరు, కొచ్చిన్ రాజస్థాన్, కూర్గు ఈ 7 మాసాల్లో సేకరించాల్సిన ధాన్యాంకం పెరుక్కువగా సేకరించారని, సిద్ధాంగారి ప్రశ్నకు సమాధానంగా శ్రీ తిరుమలరావుగారు చెప్పారు. 'ఈ రాష్ట్రాలు వెనకబడి వున్నవని చెప్పబీలుపడ్డారు. సేకరణ సమంగాజరుగుచున్నదని అనుకున్నవాళ్ళకు వాజబుగుతుంటుంది. తక్కువ సమాస్థాల్లో ఇవి సేకరణను భర్తీచేస్తవని తిలపవచ్చును' అని శ్రీ తిరుమలరావుగారన్నారు.

అమెరికన్ గోధుమలు

భారతదేశానికి ఆహారసహాయంచేసే అమెరికన్ చట్టమునుసరించి అమెరికాలో కొనే ఆహారధాన్యాల్లో విశేషభాగం 1951 సం॥రములో కొనుగోలు అవులవనీ, కొద్దిధాన్యము 1952 సం॥ జనవరిలో కొనుగోలు అవులవనీ ఆహారశాఖ మంత్రి శ్రీ మున్షీగారు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు. "1951 సం॥రములో 11 లక్షలటన్నులు భారతదేశానికి వస్తవనీ, తక్కిన 9 లక్షల టన్నులు 1952 సం॥రములో వస్తవనీ భావిస్తున్నాము. ఈ ధాన్యం దాదాపు యాభైశాతం గోధుమలే. ఈ ఋణంకింద కొనడానికి బియ్యం లభించేటట్లు కనబడడం లేదు" అని మున్షీగారు అన్నారు.

దొంగ రేషను కార్డులు

బొంబాయి, ప. బెంగాలు, తిరువాన్‌కూరు, కొచ్చిను లు మినహా తక్కిన రాష్ట్రాలలో 1951 సం॥ జనవరి లగాయతు 4,49,000 దొంగ రేషన్ కార్డులను పట్టుకున్నారని శ్రీ మున్షీగారు ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానమిస్తూ చెప్పారు.

బొంబాయి వెండి బంగారు మార్కెటు

బొంబాయి, సెప్టెం 3: వేటిమధ్యాహ్నం 2-0 కంలకు బొంబాయి వెండి-బంగారు మార్కెటుధరలు: వెండి (100 తు) రు 187-12-0, బంగారం (రు 1 కి) రు 112-14-0, సావరిన్ కి రు 77-12-0.

"కుటుంబ రేషన్ కార్డుల పద్ధతి అనులులోవున్న తిరువాన్‌కూరు-కొచ్చిన్ యూనియన్‌లో దొంగ రేషను కార్డులు తక్కువగానే వున్నప్పటికి ఎక్కువగా కొలవ వలసివచ్చినధాన్యం 10 వేల యూనిట్లకు పెరిగింది. బొంబాయి, కలకత్తాలలో దొంగ రేషను కార్డులకు ప్రత్యేక లెక్కలు వుంచడం లేదు. ఈ కాలంలో ఏదో ఒక కారణం వల్ల రద్దుచేయబడిన రేషను కార్డుల సంఖ్య బొంబాయిలో 13,35,340, కలకత్తాలో 5,00,000. మే మాసంనుండి దొంగ రేషను కార్డులను పట్టుకోడానికి ఢిల్లీలో తీవ్రమైన కృషి జరగడంవల్ల స్థిరమైన రేషను కార్డుల సంఖ్య 75,878 తగ్గినది." అని మున్షీగారు సమాధానమిచ్చారు.

రైళ్ల రాకపోకలకు అంతరాయం

తెలుగనివ్వరు

రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలుగకుండా చేయడానికి రైల్వేశాఖవారు మీరైన చర్యల నన్ని టినీ తీసికొంటారని, యీచర్య లెట్టివో ఇస్తారు చెప్పడం క్షేమంకాదని రైల్వేల స్టేట్ మంత్రి ఒక ప్రశ్నకు వ్రాతిపూర్వకంగా సమాధానమిస్తూ చెప్పారు.

రైల్వే పనివారు సమ్మెచేయడానికి నిశ్చయించుకున్నట్లయితే రైళ్ల రాకపోకలు యథాప్రకారం జరగడానికి ప్రభుత్వం వారు తీసుకున్న

SULZER



త్వరలో వచ్చుచున్నవి
ఎక్కువ పనికి సులభముగా పని చేయు సల్జర్ పంపులు సైజు 8 x 12", ఎలక్ట్రిక్ మోటార్లతోగాని డీజెల్ ఇంజన్లతోగాని నడుపవచ్చును

VOLKART
వాల్‌కార్ట్ బ్రదర్స్
పోస్టు బాక్సు 15 మద్రాసు

కాంతరిడైట్
తలనూనె
ప్రత్యేకమైన హెయిర్ టాయిలెట్ హెయిర్ టానిక్

జుట్టుతల జుట్టు నున్నవిడుచు. ఆకాలంలో వెరయుట మన్నగు పెండ్రుకల యొక్కయు తలచర్మంయొక్కయు జబ్బులన్నిటిని పోగొట్టును

బెంగాల్ కెమికల్
కలకత్తా : బొంబాయి : కాన్పూర్
ఏజంట్లు:
ఎగా జేగాయ్‌గాండర్ అండ్ కంపెనీ,
41, సందరువీధి మద్రాసు

నోటీసు

పెనుకొండ డి॥ ముం॥ కోర్టులో
O S 93/1951
వాది K N. లక్ష్మయ్య, పాకిక్ హింగూపురం
ప్రతివాది K N బాలక్రిష్ణయ్య, నాగన్న కొమార్లు, పాకిక్ కర్నూల్
వాది-ప్రతివాదిపైన ప్రాంసరీ బాబత్తు వడ్డీ అసలు రు 1270-0-0 రాబట్టుకొనుటకు పై సెంబరులో దావా చేసినాడు ప్రతివాది ఆక్షేపణలకు గాను 11-9-1951 తేదికి వాయిదా వేయబడినది ఆ దినము ప్రతివాది అందుకు జవాబు చెప్పవలెనట అతని పరోక్షమున తీర్మానించబడు నని యిందుమూలకముగా తెలుపడమైనది

పి వెంకటరమణ శాస్త్రులు,
బి ఏ, బి ఎల్, వకీలు
27-8-51 పెనుకొండ

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్
ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్ డిక్షన్
ఓ పి నం 205 ఆఫ్ 1950
పిటిషనర్లు ఏం దశరథ రామ రెడ్డి తిదితరులు
రెస్పాండెంట్లు శ్రీ జగదీశ్ ఫిలింసు లిమిటెడ్ తరపున మేనేజింగు డైరెక్టరు పై నిర్మాత (రిస్పెడెంటులో వున్నది) మరి యిద్దరు
పై విషయములో 30-7-51 తేదీ గల మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్ వారి ఉత్తరువు ప్రకారము ఇండియన్ కంపెనీస్ ఆక్టు క్రింద కోర్టు వారిచే పైకంపెనీ వైండింగ్ అప్ చేయబడవలసినదిగా ఉత్తరువు చేయబడినది

ఏ భుజంగరావు,
డి ఆర్ కృష్ణారావు,
పిటిషనర్ల తరపు అడ్వకేట్లు.

వేలం ప్రకటన

సువర్ణకంటి టూరింగు టాకీసు అవిభక్త సగము వంతు పార్టనరు సిప్పు బిలవసు తాలూకు నుంచి కండిషనులో వున్న ఫిల్ము కంపెనీ నెం 6 రు మోడిల్ ప్రొజక్టరు వగైరా యంత్రములు, టాకీసు ఇచ్చు యొక్క ప్రైభోగము 9-9-51 తేదీన నందిగామ గ్రామములో సాయంత్రము 2 గంటలకు వేలం చేయబడును వివరములు రిసీవరువద్ద తెలుసుకోవలెను

పి వి రాఘవయ్య,
రిసీవరు అండ్ అడ్వకేటు,
సూర్యారావుపేట, విజయవాడ-2

ఒంగోలు మ్యునిసిపాలిటీ

రెండవ గ్రేడ్‌కు మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఒంగోలు, ఆగస్టు 29 ధర్మకర్త ధారా గోపాలశాస్త్రిగారి అధ్యక్షతన పురపాలకసంఘ సమావేశము యీ 27 న జరుపబడినది 1950 51 చిత్తు పరిపాలనా రిపోర్టును ఆమోదించారు పురపాలక కమీషనరు శ్రీ కె సత్యనారాయణచౌదరిగారు పరిపాలనా సంవత్సరములో తనపని శ్రద్ధాభక్తులతోను, నిపుణతతోను నిర్వహించుట ప్రశంసనీయమని తీర్మానించారు

పరిపాలనా నివేదికలో పేర్కొనబడినట్లు పురపాలకసంఘ ఆర్థికపరిస్థితి అభివృద్ధి అగుటవల్ల, రెండవ గ్రేడు మున్సిపాలిటీగా మార్చుచూ, త్వరలో పుత్తిడ్యులిమ్మని ప్రభుత్వం వారిని కోరుతూ తీర్మానించారు (స్వ వి)

అమలాపురంలో వీదిదీపాల స్థితి

చక్కఒరచేందుకు కమిటీ నియామకం

అమలాపురం, ఆగస్టు 31 ఈ పురపాలక సంఘ సాధారణ సమావేశం, యీ 27 వ తేదీ సాయంత్రం వైర్మన్ కూడిపూడి సూర్యనారాయణ గారి అధ్యక్షతన క్రింద జరిగినది

అగ్నిమాపక లారీని, తదితర సామగ్రిని 25,481-7-0కు సమ్మతి చేస్తామని బార్టి ఓక్సు లిమిటెడ్ కంపెనీవారు ఇచ్చిన టెండర్ ను పురపాలక సంఘం వారు స్వీకరించారు ప్రభుత్వం ఇది వరకే 20 వేల రూ లు మంజూరు చేసినందున మిగతా 5481-7-0 ను భర్తీ చేయుటకు తీర్మానించారు

కోనసీమ భూసేకరణ కళాశాలకు 25 వేల రూ ల విరాళం మంజూరు చేశారు ఇంత మొత్తాన్ని విరాళంగా ఇవ్వడానికి పురపాలక సంఘ ఆదాయం అభివృద్ధియైనట్లు తెలిపారు

కంట్రాక్టర్ల రిజిస్ట్రేషన్ నిబంధనలను సరిచేయడానికి, వై పుంజరీకాక్షుడు, కుంచిమనేని వెంకటరత్నం, కె సూర్యనారాయణ (వైర్మన్)గార్లతో ఒక ఉపసంఘం నియమింపబడింది

పట్టణంలో దీపాల పరిస్థితి చాలా అసంతృప్తికరంగా ఉన్నదని, అభిప్రాయపడుతూ, ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి, తగు నిబంధనలను తయారు చేయుటకు కె వెంకటరత్నం, యం సూర్యనారాయణ, జంగం సుబ్బారావు, జనాబ్ ముజఫర్ హుస్సేన్ గారలతో ఒక ఉపసంఘం నియమింపబడింది

వీధుల్లో దీపాలు దొంగిలింపబడుతున్నప్పుడు ఆ విషయం పురపాలక సంఘానికి ఎందుకు తెలుపలేదు అని చర్చ సందర్భంలో కమీషనర్ గారిని అడుగగా, అలా తెలియపర్చాలనే నిబంధనేమీ లేదని జవాబు చెప్పారు

1952-53 సంలో దుమ్ములేవని రోడ్లు నిర్మాణానికి 54250/-లు పెట్టి బలిజపేటలో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి 10000/-లు తొమర చెర్వువద్ద ఆదర్శ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి 8000 మొత్తం 72000/-లు ఖర్చవుతుందని ఇందులో సగంగ్రాంటుగా యిప్పించాలని, మిగతా సగం ఋణంగా యిప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు 1952-53 మార్కెటులో దుకాణాలు మొదలైనవి కట్టుటకు అయ్యే 14 వేల రూ లను అప్పుగా యిప్పించాలని గూడా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

అమలాపురం తాలూకా ప్రజా పార్టీ స్థాపన

అమలాపురం, ఆగస్టు 31 ఈ తాలూకా ప్రజాపార్టీ కన్వీనర్ దంతులూరి లక్ష్మీనారాయణగారు, ఈ 26వ తేదీ మధ్యాహ్నం, స్థానిక పరమేశ్వర టాకీస్ సినిమాహాలులో నడింపల్లి రామభద్రరాజుగారి అధ్యక్షతన ప్రజాపార్టీ ముఖ్యుల సమావేశం యేర్పాటు చేశారు తాలూకా వివిధప్రాంతాల నుండి సుమారు 500 మంది యీ సమావేశానికి వచ్చారు జిల్లా ప్రజాపార్టీ కన్వీనర్ అకుల బుల్లిస్వామి, బి యస్ శాస్త్రి, కె సూర్యనారాయణ, ఎ బుల్లిస్వామి, బి అప్పలస్వామి, పి వెంకటరత్నం, మరికొందరు ప్రజాపార్టీని యేర్పాటు చేయవలసి వచ్చిన కారణాలను వివరించారు అనంతరం 75 మంది సభ్యులతో తాలూకా అడిహాక్ కమిటీ యేర్పాటు చేయబడింది (స్వ వి)

కీ॥ శే॥ ముత్యాల మాధవరావు

అమలాపురం సెప్టెంబరు 1 శ్రీ కోనసీమ ట్రాన్స్‌పోర్టు లిమిటెడ్ కంపెనీ మెకానికల్ సూపర్వైజర్, ముత్యాల మాధవరావుగారు హృద్రోగంచే ఆకస్మికంగా గతించారు వారి పోయారు వీరికి భార్య, ఒక కుమారుడు పిలుపునకు కుమార్తెలు ఉన్నారు

మాధవరావుగారి అంత్యక్రియలకు చాలామంది వచ్చి, తమ సంతాపసూచకములను వెల్లడించారు ఈయన మృతికి సంతాపసూచకంగా ట్రాన్స్పోర్టు కంపెనీ యిచ్చిన [illegible] 100/- [illegible] యిచ్చారు (స్వ వి)

స్వామి సీతారాం ప్రాయోపవేశం

గుణుపురం కాంగ్రెసు తీర్మానం

శ్రీకాకుళం, ఆగస్టు 31 గుణుపురం డివిజనల్ కాంగ్రెసు సంఘ సమావేశం గత 25 వ తేదీన కొప్పలకోట్ట రామమూర్తిగారి అధ్యక్షతన జరిగినది "ఆంధ్రరాష్ట్రంలేని కారణంగా పరిహర్తు ప్రాంతాలలో ఉన్న మేమంతా చాలా కష్టనష్టాలకు గురియాతున్నాం ఈ రాష్ట్రసముపార్జనార్థం స్వామి సీతారాంగారు ప్రారంభించిన ఉద్యమాన్ని ఆంధ్రులంతా ఏకకంఠంతో బలపర్చాలి" అని అధ్యక్షులు అన్నారు శ్రీ పాడి వంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ, "అవసరమైతే పన్నుల నిరాకరణోద్యమాన్ని జరపాలి కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూవున్న ఆంధ్రశాసనసభా సభ్యులు తమ సభ్యత్వాలకు రాజీనామా యివ్వాలి" అని అన్నారు

గంజాం కోరాపుట్ జిల్లాలు యే కారణాలవల్ల ఆంధ్ర రాష్ట్రంలో చేరాలో వివరించారు "కళా వెంకట్రావుగారు సూచించిన ప్రకారం, రాష్ట్రనిర్మాణానికి ముందుగా పరిహర్తు నిర్ణయ సంఘాన్ని ఏర్పాటు చేసి, విడిపడ వంటి నే ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలని, ఆంధ్రుల చిరకాల వాంఛితమైన రాష్ట్ర నిర్మాణానికి యింకే సాటులు మాపవద్దనీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుచూ సమావేశంలో తీర్మానించారు "ఆంధ్రరాష్ట్రానికి నిర్వివాదమైన భాగాలు, గంజాం కోరాపుట్టు జిల్లాలు చేరని నున్నందున శ్రీకాకుళం జిల్లాకుచెర్చి రాష్ట్రం ఏర్పరచకపోతే 10 లక్షల ఆంధ్రులు 18 వేల చతురపు మైళ్ళ ఆంధ్రభూమి, పర రాష్ట్ర ప్రభుత్వ బానిసత్వంలో ఉండవలసి వస్తుంది" కాబట్టి యీ ముఖ్య విషయాన్ని యావదాంధ్రులోకమూ గమనించి, ఊరూరా సభలు జరిపి, తీర్మానాలు చేసి, ప్రభుత్వాలకు పంపాలని, ఆంధ్రప్రజానీకాన్ని కోరుతున్నాను" అని ఇంకో తీర్మానం చేశారు

ఈ పట్టణ ప్రజలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కన్నేపల్లి మార్కండేయ శర్మగారధ్యక్షతన యిచ్చిన అభిలభారతి చరఖాసంఘ కార్యాలయంలో సమావేశమై ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమునకై కృషి సల్పిన ప్రముఖాంధ్ర వాయకులు స్వామి సీతారామ్‌గారు రాష్ట్ర సంపాదనకు తుది సాధనగా లూనిన ప్రాయోపవేశదీక్షను సంపూర్ణముగా బలపరుస్తూ స్వామి సీతారామ్‌గారికి ప్రమాదం సంభవించకముందే ప్రభుత్వమువారు ఆంధ్రరాష్ట్రనిర్మాణముగూర్చి సత్వరంగా అవసర చర్యలు తీసుకొనవలసిందని కోరుతూ తీర్మానించారు

జగ్గయ్యపేట నీటి సరఫరా స్కీము

వచ్చే వేసవిలో ప్రారంభం

జగ్గయ్యపేట, ఆగస్టు 31. ఈ గ్రామంలో నీటి సరఫరా స్కీమును అమలు జరపడానికి ప్రస్తుతం తగినంత సిబ్బందిలేదని, వచ్చే వేసవిలో తప్పకుండా ప్రారంభించేదమని, మద్రాసు ప్రభుత్వమువారు, యీ గ్రామ ప్రజల తరపున రాయబారం పెట్టిన బారికి చెప్పినట్లు తెలియవచ్చింది ఈ రాయబారవర్గంలో పంచాయతీబోర్డు అధ్యక్షుడు, పాలేరు ఇరిగేషన్ ప్రెసిడెంటు అయిన కట్టమూరి రామారావు, ఘంటాపాళ్ళ వెంకటేశ్వర్లు గారలు ఉన్నారు విద్యుచ్ఛక్తి సరఫరా విషయమై, విజయవాడ ఇంజనీరు గారు పంపిన అంచనాలు మద్రాసులో ప్రస్తుతం ఆడిట్ జరుగుచున్నందున, అది గూడా సాధ్యమైనంత త్వరలో యేర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం వారు చెప్పారట (స్వ వి)

భీమవరం తాలూకా సహాయ కార్యదర్శి రాజీనామా

భీమవరం, ఆగస్టు 24 ఈతాలూకా సహాయ కార్యదర్శి గాదిరాజు విశ్వనాథరావుగారు కాంగ్రెసులో అన్ని పదవులకు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు ఇటీవల జిల్లా కాంగ్రెసు ఎన్నికల సందర్భంలో అక్రమాలు జరగడమే తమ రాజీనామాకు కారణంగా పేర్కొన్నారు (స్వ వి)

గుంటూరుజిల్లా వ్యవసాయ సంఘస్థాపన

గుంటూరు, ఆగస్టు 22 గుంటూరు జిల్లా కలెక్టరు వైద్యనాథన్ గారి అధ్యక్షతన నిన్న సాయంత్రము ఇచ్చట జిల్లావ్యవసాయకమిటి స్థాపింపబడింది అన్ని తాలూకాల నుండి సుమారు 60 మంది ప్రతినిధులు సమావేశమవుటకు హాజరైనారు జిల్లా కలెక్టరుగారు యీ సమావేశమును ప్రారంభిస్తూ మన దేశ అభివృద్ధి సమ వ్యవసాయాభివృద్ధిని మీద ఆధారపడి వుంటుందని గుంటూరు జిల్లా రైతులకన్న విజ్ఞానవంతులు దివి వ్యవసాయాభివృద్ధియందు ఆసక్తికల వారిని చెప్పారు

జిల్లా వ్యవసాయాధికారిగారు వ్యవసాయమునకు సంబంధించిన చాల సమస్యలను వివరించారు పి రామకృష్ణయ్యగారు మాట్లాడుతూ పేదసుఖపడుగా వాడి వ్యర్థం చెత్తన్నాయని యు దాన్ని 'గ్యాస్' గా తయారు చేసి [illegible] కొన్ని పరిశోధనలు జరిపామని చెప్పారు.

తెలుగు హైస్కూళ్లలో ఉర్దూభాషా బోధన

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని సమాధానం

బరంపురం, ఆగస్టు 29 ఒరిస్సాలో తెలుగు ఎల్లలకు తెలుగే పరీక్షాభాషగా ఉండాలని చేసిన నివేదనకు ఉత్కళ నిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు పంపిన జవాబునుగూర్చి ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ప్రాస్తే ఆయన యిలా జవాబుయిచ్చారు

"ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు మెట్రిక్యులేషన్ పరీక్ష సందర్భంలో ఒడ్రము ఒడ్రంలో వ్రాయవచ్చునే సౌకర్యం యిచ్చారుకాని హైస్కూల్సులో చదివేవారు, యీ పరీక్షకు కూర్చోవడానికి వీలులేదు" ఎస్ ఎస్ ఎల్ సి పరీక్ష ప్రభుత్వం నడుపుతుంది హైస్కూల్సులో చదివే విద్యార్థులే ఆ పరీక్షలో కూర్చోవడానికి అర్హులు"

"తమిళ్ నేడు మద్రాసులో ఉండేగా విద్యాశాఖాధికారితో యీవిషయం ముచ్చటిస్తే, ఏదైనా కొన్ని హైస్కూల్సులో ఒరియా బోధనా భాషగా ఏర్పడిపుట్టయితే, ఒరియా పరీక్షభాషగా సంతోషంగా ఏర్పాటుచేయుటకు ప్రభుత్వం తయారుగా నున్నదన్నారు"

"అందుచేత, శ్రీకాకుళం జిల్లా బోర్డు అధ్యక్షులు మీరుకలసి, కొన్ని స్కూల్సులో ఒరియాబోధనా భాషగా ఉండే అవకాశాలున్నాయేమో సంప్రతించి కనుక్కోవలసింది"

గోదావరి స్టేషన్‌లో సౌకర్యాలు

దక్షిణరైల్వే మేనేజరుకు విజ్ఞప్తి

రాజమహేంద్రవరం ఆగస్టు 31 దక్షిణ రైల్వేజనరల్ మేనేజరు నిన్న యిచ్చటికి వచ్చినప్పుడు యీపురపాలక సంఘాధ్యక్షులు డాక్టర్ ఎ బి నాగేశ్వరరావుగారు వారిని కలుసుకొని రాజమండ్రి ప్రజల సౌకర్యార్థమై చేయవలసిన కొన్ని పనులను గురించి తెలుపుతూ ఒక విజ్ఞాపన సమర్పించారు గోదావరి స్టేషనుకు ముందు భాగమునగల రైల్వేవారి కాళీస్థలమును పురపాలక సంఘమునకు యిప్పించవలసిందని, గోదావరిస్టేషన వద్దరోడ్డు బ్రిడ్జి నిర్మించడము, గోదావరి స్టేషన్‌లోని మరుగుదొడ్లను సిస్టిక్ టాంకు దొడ్లుగా మార్చడము అవసరమని యీవిజ్ఞాపనలో తెలియజేశారు రైల్వేజనరల్ మేనేజరు యీప్రదేశములను పరిశీలించి యీవిషయములలో తాము చేయదగినదంతా చేయగలమని చెప్పారు (స్వ వి)

బెల్లం బ్లాక్‌మార్కెట్

నరసాపురం ఆగస్టు 31 బెల్లము బ్లాక్ మార్కెటులో అమ్మిన నేరమునకై స్థానిక కిరాణావర్తకుడు పైడిమర్రి నరశింహం అనువానికి నరసాపురం జాయింటు మాజస్ట్రేటు వాలుసమాసముల కరిశశిశు విధించారు ముద్దాయి రాజమండ్రి సెంట్రలు జైలుకు తీసికొని పోబడెను (స్వ వి)

కొబ్బరికాయల ఎగుమతి

నరసాపురం ఆగస్టు 31 ఇచ్చటి ఓడలరేవు నుండి సుమారు లక్షకొబ్బరికాయ యీనెల 26 వ తేదీన మద్రాసునకు ఎగుమతి చేయబడెను ఇదే యీ రేవునుండి ప్రథమ ఎగుమతి (స్వ వి)

గుడివాడ తాలూకా కాంగ్రెసు

ఈ దిగువవారు గుడివాడ తాలూకా కాంగ్రెసు సభ్యులుగా ఎన్నికైనట్లు ఎన్నికోద్యోగి సుత్రా రామకృష్ణయ్యగారు ప్రకటించుచున్నారు

బోయిన చినసుబ్బయ్య, కొలకలేటి శ్రీనివాసరావు, కైలా వెంకటరత్నం, మల్లి పెద్ద నాగభూషణం, కొజ కృష్ణమూర్తి, కొడాలి రాజపుటుంబరావు, గొట్టిపాటి సత్యనారాయణ, వర్రాకుటుంబరావు, బొబ్బా వెంకటశేషయ్య, ఈరాడి హనుమంతరావు, గంధం పద్మనాభం, శాయన అంతిశ్వేదయ్య, పాట్లూరు నాగభూషణం, పుప్పలపాటి వీరరాఘవయ్య, మండపాక జగన్మోహనరావు, బలిజపల్లి కాళిదాసుగార్లు

ఆంధ్రదేశ సహకార యూనియన్ మహాసభ

అనంతపురం, ఆగస్టు 31 ఆంధ్రదేశ సహకార యూనియన్ మహాసభ యీ 26 వ తేదీన అనంతపురం సెంట్రలు బ్యాంకు జూబిలీ హాలులో జరిగినది వివిధ జిల్లాలనుండి సుమారు 150 మంది ప్రతినిధులు హాజరైనారు బైలాలు మొదలగునవి ఆమోదింపబడిన తరువాత ఈ క్రిందివారు ముందుకు ఆయాజిల్లాల నుండి పాలకవర్గముగా ఎన్నుకోబడిరి

పి కేశవరావు, పి రామసుబ్బారెడ్డి, పి యస్ గురవారెడ్డి, పి శంకరరెడ్డి, వి ఆర్ సత్యనారాయణ, పి వి పట్టాభిరామారెడ్డి, వి రామాచార్లు, ఎ నారాయణప్ప, పి అప్పిరెడ్డి, యస్ యస్ భట్, డి ఎ రఘవరెడ్డి, కె మల్లయ్య, ఎ అంజనేయులు, కోట బసవయ్య, యస్ సత్యనారాయణ, కె వీరన్న, పి వంకట్రామయ్య, కె వెంకటరాజు, జి చంద్రమౌళీశ్వరరావు, వై రామకృష్ణయ్య, వి సత్యనారాయణ, మా, వరర్మ, వి జగ్గరాజు, యస్ రమణప్ప, [illegible] రావు, డి సత్యనారాయణగారు [illegible], యస్ గోపాలస్వామి నాయుడు, శంకరరావు జయ్యగార్లు

పత్తి కొనుగోళ్లపై హైకోర్టు నిర్ణయం

మద్రాసు, సెప్టెంబరు 1 మద్రాసు రాష్ట్రములో 'నామినీ పద్ధతిని పత్తి కొనే విషయమై సెక్షనులు కమీషనరు జారీచేసిన ఉత్తరువు చెల్లదని మద్రాసు హైకోర్టువారు తీర్పు యిచ్చారు ఆ తీర్పు పారం అందిన మీదట భారత ప్రభుత్వం వారు న్యాయశాస్త్ర దృష్ట్యా దానిని జాగ్రతగా పరిశీలించి భవిష్యత్ కార్యవిధానాన్ని నిర్ణయిస్తారని తెలుస్తున్నది

ఉద్యోగుల చర్చ

బొంబాయి, సెప్టెంబరు 1 ప్రత్తి పంటలో నామినీ పద్ధతిలో అమలు జరుగుచున్న సత్తి కొనుగోళ్లు చెల్లవేరని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితినిగూర్చి సెక్రటేరియట్సు, ప్రత్తి డైరెక్టరేట్లు ఉద్యోగులు నేడు చర్చలు జరిపారు

ఇంకా తీర్పు పూర్తిపాఠం వారికి అందలేదు అది అందినతర్వాతగాని, ఈ విషయంలో ఎట్టి నిర్ణయానికి వీలు కారని తెలుస్తున్నది అదీకాక, ఈ సందర్భంలో వీరు సంప్రదింపుల నిమిత్తం ఢిల్లీగూడా పోవచ్చునని తెలుస్తున్నది

మద్రాసు హైకోర్టు ఈ తీర్పును గూడా సుప్రీంకోర్టు అప్పీలుచేసినా చేయవచ్చునని అభిజ్ఞులంటున్నారు

కలెక్టరు, జిల్లాపోలీసు సూపరింటెండెంటు కూడా అక్కడే వున్నారు

సంఘటన జరిగిన స్థలానికి సాయుధ పోలీసుదళం పంపబడింది పరిస్థితి అదుపులో వుంది కష్టమ్సు పార్టీనుండి గుంజుకున్న తుపాకీ ఇంకా చిక్కలేదు ప్రభుత్వంవారు వివరాలకొరకు కలెక్టరును ప్రశ్నలు గాయపడిన వారిలో ఒకరు అబ్దులతీఫ్ (30) అనే వానిని నిన్న జనరల్ ఆస్పత్రిలో చేర్చారు

కష్టమ్సు ఉద్యోగులపై గ్రామప్రజల దాడి

కాల్పులలో 9 మంది మరణం 28 గురికి గాయాలు

మదరాసు, సెప్టెంబరు 1 జింజీ వద్ద మూనాంబూర్ గ్రామంలో ఆగస్టు 30 న గ్రామస్థులు, కస్టమ్సు పోలీసు పార్టీమధ్య సంఘర్షణ ఫలితంగా జరిగిన కాల్పులలో 9 మంది గ్రామస్థులు మరణించినట్లు 28 గాయపడినట్లు వర్తమానం అందింది

ఈసంఘటనపైపోలీసుకేంద్రకార్యాలయంవారు ఈ క్రింది ప్రకటనచేశారు

ఒక కస్టమ్సుపార్టీ 4 సరుకు డిప్యూటీ సూపరింటెండెంట్లు, స్పెషల్ పోలీసుగుర్రపోలీసుదళం ఎహాయంతో పలియాంపట్టి, మూనాంబూర్ గ్రామములపై దాడిచేసి మూనాంబూర్ గ్రామంలో పుదుచ్చేరినుండి దొంగతనంగా తెచ్చినపసరుకును వారంటుమీద సోదాచేయులకు ఒక కంటిని ముట్టడిచేశారు గ్రామస్థులు వారిని లోపలికి రానివ్వకుండా రాళ్లు దుడ్డుకర్రలతో జింజీ కాస్టమ్సియల్ సబ్ మాజస్ట్రేటు, సబ్ ఇన్‌స్పెక్టరు కూడా సంఘటన స్థలానికివచ్చి సంఘటన తెదిరిపోవలసిందని హెచ్చరించారు ఒక గ్రామస్థుడు కస్టమ్సు ఆఫీసరు చేతిలోని సర్కిల్‌తో నిండిన తుపాకీని గుంజుకొని కొట్టాడు కూడా గ్రామస్థులు మూడుసార్లు తుపాకీ కాల్చారు పరిస్థితి చేయిమించి పోతున్నందున మాజిస్ట్రేటు ముందుగ తగు హెచ్చరికచేసి గుమ్మకులు కాల్పులకు అనుజ్ఞయిచ్చారు కాల్పులఫలితంగా దొమ్మిగా వచ్చిన వారిలో 9 మంది మరణించారు 12 మంది తీవ్రంగా గాయపడ్డారు రాళ్లు దుడ్డుకర్రలవల్ల కస్టమ్సుపార్టీలో 4 సరికి, పోలీసుపార్టీలో 11 మందికి గాయాలు తగిలాయి సబ్‌కలెక్టరు సంఘటనను గూర్చి విచారణ చేస్తూవున్నారు

పత్తి కొనుగోళ్లపై హైకోర్టు నిర్ణయం

మద్రాసు, సెప్టెంబరు 1 మద్రాసు రాష్ట్రములో 'నామినీ పద్ధతిని పత్తి కొనే విషయమై సెక్షనులు కమీషనరు జారీచేసిన ఉత్తరువు చెల్లదని మద్రాసు హైకోర్టువారు తీర్పు యిచ్చారు ఆ తీర్పు పారం అందిన మీదట భారత ప్రభుత్వం వారు న్యాయశాస్త్ర దృష్ట్యా దానిని జాగ్రతగా పరిశీలించి భవిష్యత్ కార్యవిధానాన్ని నిర్ణయిస్తారని తెలుస్తున్నది

ఉద్యోగుల చర్చ

బొంబాయి, సెప్టెంబరు 1 ప్రత్తి పంటలో నామినీ పద్ధతిలో అమలు జరుగుచున్న సత్తి కొనుగోళ్లు చెల్లవేరని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితినిగూర్చి సెక్రటేరియట్సు, ప్రత్తి డైరెక్టరేట్లు ఉద్యోగులు నేడు చర్చలు జరిపారు

ఇంకా తీర్పు పూర్తిపాఠం వారికి అందలేదు అది అందినతర్వాతగాని, ఈ విషయంలో ఎట్టి నిర్ణయానికి వీలు కారని తెలుస్తున్నది అదీకాక, ఈ సందర్భంలో వీరు సంప్రదింపుల నిమిత్తం ఢిల్లీగూడా పోవచ్చునని తెలుస్తున్నది

మద్రాసు హైకోర్టు ఈ తీర్పును గూడా సుప్రీంకోర్టు అప్పీలుచేసినా చేయవచ్చునని అభిజ్ఞులంటున్నారు

లివరేజన్

కీలకమైన మలబద్ధమునకును జీర్ణకోశమునకు సంబంధించిన లబ్ధుయుండుటకు ఇరవయారో గాని చేయవలసిన కష్టము తక్కువయుండుటకు అశక్తి యుండుట అశక్తి కనిపించునప్పుడు—వెన్నుపట్టుటకు కారణమవుతుంది—(ర శ హీరక జీర వెంపాలు ఎక్కడకు జీర్ణకోశమునకు సంబంధించిన అజ్ఞత తెలియచేయును)

దబ్బు! దబ్బు! దబ్బు!
తెలుగు రు 250/- లు అడవుపొడ పరుసులు యివ్వబడును వెంటనే క్రీలిస్తుకు వ్రాయండి
MIDLAND TRADING Co Ltd
P Box 16605 Calcutta 4

శ్రీ కృష్ణా, మద్రాసు
(మింట్ బస్ స్టాండ్ ఎదురుగా)
ఫోన్ 4093
విజయవారి
పాతాళభైరవి (తెలుగు)
16-వ వారము జరుగుతున్నది
రోజు 3 ఆటలు మ 2, సా 6, రా 9-45

ధాతువర్ధని

ఇంద్రియమునకు ఎక్కువ నష్టమైనట్లు కాళ్లు నొప్పులు బలహీనత గుండెదడ, మేహములు విక్కాక అతిమూత్రం మొ॥ అందించి ఇంద్రియమును వృద్ధిపరచి అధిక సంతోషకరమైనదిగా పీసా రు 4-12. వీ పి రు 0 14 0
వైద్య దూబుంటు సుబ్రహ్మణ్యం
ఇండియన్ మెడిసిన్ హౌస్
ఆకింగ్ హాంపేట - విజయవాడ 2
(లక్ష్మీ టాకీసు వద్ద)

కోట్లకొలది జనుల బాధ నివారిణి

తలనొప్పి జ్వరము, పండ్లనొప్పి, వొళ్ళునొప్పి, కీళ్ళనొప్పి మరియు నరముల నొప్పినుండి శీఘ్రవిముక్తి.
ప్రథమ చికిత్సకు "అనాసిన్" మాత్రలు పొట్టమీద రెండుగంటే దొరకును సరసమైన, నిరపాయమైన, తప్పకనడుమ విత్తు, చిరుతైన యీ మందుమాత్ర ఎటువంటి అత్యవసర సమయములందును సంబీపివలె పనిచేయును శాస్త్రప్రకారముగా తగిన మోతాదులో చేర్చబడిన ఏనాసిటిన్, క్వినైన్, కాఫీన్ మరియు ఆస్పిరైన్ సారినిక్ ఆసిడ్ "అనాసిన్" ను అత్యున్నత బాధవారిబిగ చేయుచున్నవి బాధపడువారందరికి తొందరగాను సుఖముగాను నిశ్చయముగాను ఉపశమనమును కల్గించును నేటిదాకను "అనాసిన్" వల్ల లాభంపొందిన వీరు తప్పక చేవటినుండి "అనాసిన్" నే కొనగలరు

2 మాత్రల పాకెటులందు
14 మాత్రల ట్యూబులయందు
50 మాత్రల సీసాలందు

అనాసిన్
TRADE MARK REGISTERED
బిళ్లలు

ఇండియాలో తయారుచేయువారు:
ఫిమోక్రిమానస్సు అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి, 1.
ట్రేడ్‌మార్కు ప్రొప్రయిటర్స్ వైటహాల్ ఫార్మకల్ కంపెనీ, న్యూయార్కు యు యస్ ఎ.

LAS (8)

నవీన కవరింగ్ గాజులు

1 పౌనుతో 4 జతల కవరింగ్ గాజులు తయారుచేయగలము
ఒక జత వెల రు 20/-
అక్కరలేనప్పుడు చేదారం మివహాయించి గాజు విలువ యివ్వగలము
ఆర్డరుతో చేతిగుర్తు కొలత పంపండి
యితర నవీన వగలు మా వద్ద దొరకును
మా షోరూంకు విజయంచేయండి

కాశీం బ్రదర్స్
192, చైనాబజారు రోడ్డు, మదరాసు
COPYRIGHT



ఎం.ఏ.పి
విప్పరమెంట్లు
అన్ని
సమయాలకు
తీపి
విందు
ఎం. ఏ. పి. ఇండస్ట్రీస్
SISTA'S-MAP-3



శాశ్వతముగా ఉండుటకు
ఎసిసి సిమెంటుతో నిర్మింపబడినది


బొంబాయి గవర్నమెంటువారి
పాత ఎరె భేద్రం
సిమెంటు ఉపయోగములగురించి, దాని సరియైన వినియోగములు గురించి, ఉచిత సంహాలకు
కాంక్రీట్ ఎసోసియేషన్ ఆఫ్ ఇండియా, 9, మౌంటురోడ్డు, మద్రాసు—అని వ్రాయుంది

రెడీ స్టాకు.

లండన్ ఫ్యాక్టరీలో రీకండిషన్ చేయబడి సరాసరి దిగుమతి చేయబడిన క్లాస్ O E 117, 32/36 హెచ్.పి అమ్మబడును.
వివరములకు: ఇండో లంకా ట్రేడర్సు, 38, లింగి చెట్టివీధి, (మేడమీది) పో. బా. నం 1711, మద్రాసు నం 1.

సారూప్యావధానాస్త్రము

డా॥ లంక రామారావుగారిచే ప్రాయబడి, పూర్తి క్యాలికోబైండు 726 పేజీలగల హోమియో వస్తుగుణదీపిక. వెల రు. 8లు. లంక లక్ష్మీ నరశింహారావు, బి. ఎ., మెయిన్ రోడ్, కాకినాడ.

కావలెను

ఈ దిగువ పోస్టులకు అర్హత కలిగిన హైస్కూలు టీచర్లు దరఖాస్తులను పంపుకోవలెను. గవర్నమెంటు స్కేలును ప్రకారం జీతములు యివ్వబడును.
1. బి. యిడి, 2. తెలుగు పండితులు, 3. డ్రాయింగు టీచర్సు, 4. ఫిజికల్ ట్రైనింగు యిన్‌స్ట్రక్టర్సు, 5. మాన్యుయల్ ట్రైనింగు యిన్‌స్ట్రక్టర్సు (వజ్రోంగం).
(సం.) కొకాని వెంకటరత్నం, ప్రెసిడెంటు.
కృష్ణాజిల్లాబోర్డులఫీసు, చిలకలూరిపేట.

నోటీసు

రాజమండ్రి సబ్ కోర్టులో
O. S. 50/1951.
వాది: పిట్టా వెంకమ్మ తరఫు పవర్ ఆఫ్ అటార్నీదారు దూడ పీరాస్వామి రెడ్డి, పాకిక రాజమండ్రి.
ప్రతివాది: కొప్పల నారాయణమూర్తి పాకిక ఏటూరినాగారం, ములుగు తాలూకా, వరంగల్లు జిల్లా. నైజాం స్టేటు.
ఈ నెంబరు వాదికి ప్రతివాది వల్ల రావలసిన కోర్టు ఖర్చు రు 9,000/-లు దగ్గిలా వడ్డీ, కోర్టు ఖర్చులు చెల్లించుకొనుటకు దావా వేసి వున్నందున అందుకు ప్రతివాదికి ఏమయిన ఆక్షేపణలు వున్నయెడల 1-10-1951 తేదీని పగలు 11 గంటలకు హాజరై మనవి చేసుకోవలెను. లేని యెడల ప్రతివాది పరోక్షముం దు తీర్మానింపబడును.
మద్దూరి శివరామకృష్ణయ్య, వాది తరఫు అడ్వకేటు, రాజమండ్రి.
16-8-1951.

రేడియో

సెప్టెంబరు 5 బుధవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగునవా॥ 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వా॥.
మ॥ 1 మద్రాసు (బి) వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 చిత్రవాణి (రి) శీలవ్రతమ్మకథ, పాలాధిరరసి, విద్రోషి, బాలరాజు, జీవితం, తానిల్దార్, సమాధి, పాప, నర్తకి.
సా॥ 5-30 పి. అన్నపూర్ణ వీణ, 5-50 దివ్యకీర్తన నియమవిద్యాంబుధి. 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా. 6-30 గ్రామస్థుల కార్యక్రమం మన పశివంపద పెంపకములు ప్రసంగం కె. నారాయణ జానపదగేయము విశేషాలు. ప్రకటనలు, ధరలు వాతావరణము, 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం శమంతకమణి పురాణకాలక్షేపం భాగవతుల సుబ్బయ్య 7-30 సంగీతకచేరి. 7-45 పుస్తక పరిచయము పై.కె. బ్రహ్మానందం. 8 పి. అన్నపూర్ణ వీణ 8-15 రాగం తానం పల్లవి ద్వారం పరసింగరావు పమేలిక 9 ఆంగ్లమున వా॥ 9-15 ప్రేక్షకుల కోరిన రికార్డులు 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 పి. హెచ్. వి. కామేశ్వరశర్మ వీణ 8 ఆంగ్లమున వా॥
సా॥ 12-30 కె ఎ. వీరస్వామి వయోలిన్ 1 మహిళాపంచరి తమిళమున, 1-30 గీతము జరి (రి). 1-40 హిందీలో వా॥ 1-50 వీణా సంగీతం (రి) 2-10 (బి) వరె. 4 (బి) వరె 4-30 పాశ్చాత్యసంగీతం (రి).
సా॥ 5-30 పాట్రిక్ డ్రానా సిథార్ 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము. 6-20 ఎస్. సురభి. 7 గీతసంధి (రి) 7-30 జంత్రసమ్మేళనం 7-45 తమిళమున ప్రసంగం. 8 విజయలక్ష్మి సదరాజా 8-30 వి. కె. జయరామన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున ప్రసంగం. 9-30 (బి) వరె. 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 బి. ఎస్. రాజయ్యగారి (రి) 7-30 (ఎ) వరె.
మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12-30 (ఎ) వరె. 1 గీతమాలిక (రి), 1-30 ఆంగ్లమున వా॥ 1-40 వీణా సంగీతం (రి) 1-50 తెలుగున వా॥ 2 గోటువాద్యం నియమ విద్యాసుధ. 2-15 ఎ. వి. రామప్రహ్మణ్యం. 4 అరణి వి. శాండాంబార్.
సా॥ 5-30 (ఎ) వరె 6-20 గానమంజరి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం మన పశివంపద పెంపకములు ప్రసంగం కె. నారాయణ జానపదగేయము విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము. 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం శమంతకమణి పురాణ కాలక్షేపం భాగవతుల సుబ్బయ్య 7-30 (ఎ) వరె 7-45 ఆనంద రంగంపిళ్లై రైరె 1709-1761 రాజకీయ పరిస్థితులు ప్రసంగం విదవలోలు వెంకటరావు 8 లొంగని గుర్రము నాటిక 8-30 (ఎ) వరె 9-30 వి. వీరభద్రరావు వేణువు 10 కాళీయ సంగీతం (రి) 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7-20 కాళీయ సంగీతం 7-50 రాజమణి గీర్ 8 ఆంగ్లమున వా॥ 8-15 నూర్జహాన్ బేగం ఖ్యాల్ 8-30 రఘు నాథ్ జీ భజన 8-40 రాజమణిగీర్ 8-50 మార్వాడీ బేగం తుమ్రి
మ॥ 12-30 గీతమాలిక (రి) 1 సహనాబ్ 1-10 కదంబం (రి) 1-30 ఆంగ్లమునవా॥ 1-40 జోపాటలు (రి) 1-50 తెలుగున వా॥.

క్రీడారంగం

మద్రాసు ఫుట్‌బాల్ లీగ్

మద్రాసు, సెప్టెంబరు 3: మద్రాస్ ఫుట్ బాల్ లీగ్‌నందు నిన్న సాయంకాలం తిలక్ మైదానంలో, త్యాగరాయ నగర్ ఫుట్ బాల్ జట్టును 2-1 గోలులో ఓడించాగు. వేరొక ఆటయందు పచ్చయప్ప జట్టునకు, సోర్టింగ్ యంగ్ స్టర్సు జట్టునకు (డ్రా) అయినది. ఐ. ఎఫ్. ఎ. షీల్డు ఫుట్ బాల్

కలకత్తా, సెప్టెంబరు 2: ఐ. ఎఫ్. ఎ. షీల్డు ఫుట్‌బాల్ టూర్నమెంటునందు నేడు బొంబాయి ఎ మెహమ్మడన్ జట్టు, భవానీపూర్ జట్టును 1-0 గోలుతో ఓడించింది. ఇప్పుడు బొంబాయి జట్టు క్వార్టరు ఫైనల్సులో మహమ్మడన్ స్పోర్టింగ్ జట్టుతో ఆడుతుంది.

పారిస్ టేబుల్ టెన్నిస్ ఫైనల్

మద్రాసు, సెప్టెంబరు 3: పారిస్ టేబుల్ టెన్నిస్ టూర్నమెంటు ఫైనలు ఆటలు నిన్న సాయంకాలం జరిగినవి. ఫలితములిచ్చి, పురుషుల సింగిల్సునందు కె. జయంత్, టి. తిరువెంగడాను ఓడించాడు. స్కోరు. 18-21, 21-18, 16-21, 21-5, 21-18. స్త్రీలు సింగిల్సునందు మిస్ సయీద్ సుల్తానా, మిస్. ఎ. రుక్మిణిని ఓడించింది. స్కోరు 21-16, 21-15, 21-9. పురుషులు డబుల్సునందు వి. శివరామన్, ఎం. ఎక్. రామన్‌లు, టి. తిరువెంగడాను, జె. బి. ఎస్. రావులను ఓడించారు. స్కోరు. 21-17, 21-13, 9-21, 21-18. మిక్సడ్ డబుల్సునందు కె. జయంత్, మిసెస్ సి. కె. కె. పిళ్లెలు మిస్. సుల్తానా జె. బి. ఎస్. రావులను ఓడించారు. ఆట అనంతరం గెలుపొందినవారికి బహుమతులు సంగ్రహించబడినవి.

మద్రాసు టెన్నిస్ లీగ్

మద్రాసు టెన్నిస్ లీగ్‌నందు మెన్సు రిపబ్లిక్ క్లబ్బునకు, సెంట్రల్ స్టే. ఎం. సి. ఎకు జరిగిన నాలుగు ఆటలలోను మొదటి క్లబ్బు జట్టు మూడు ఆటలలో గెలుపొందింది.

పా॥ 5-30 హిందీలో పిల్లల కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 రమణాదేవి భజన 6-30 నూర్జహాన్ బేగం దాద్రా ఠుమ్రీ 6-45 గ్రామసీమ విదురధితి పురాణం 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ ప్రసంగ ఆరోగ్యసంరక్షణ ప్రసంగం గొట్టాలమ్మవళ నాటక విశేషాలు మారె. లోదరలు వాతావరణము 8-15 ఆంగ్లప్రసంగం 8-30 గానమంజరి (రి) 8 45 సంస్కృత కార్యక్రమం. 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 ఉర్దూ నాటిక 10 నూర్జహాన్ బేగం దాద్రా గీర్ 10-15 ముగింపు.

కార్పొరేషన్ బ్యాండు

మద్రాసు, సెప్టెంబరు 3. రేపు సాయంకాలం బందువర్ గంటలకు కొరాట్చేరిలో వేణుగోపాల చెట్టి పార్కువద్ద కార్పొరేషన్ బ్యాండు వాద్య సమ్మేళనం ఉంటుంది.

ప్రభాకర శాస్త్రిగారి ప్రథమ వర్ధంతి

తిరుపతి ప్రాచ్య విద్యా కళాశాలలో ప్రముఖుల ప్రసంగాలు

(స్వకీయవిలేఖరి)

తిరుపతి, ఆగస్టు 31: వేటూరి ప్రభాకర శాస్త్రిగారి ప్రథమ వర్ధంతి నిన్న యిచట జరుపబడింది. సాయంకాలం వారియింట మామూలుగా ప్రార్థన జరిగిన అనంతరం అక్కడ చేరినవారికి ఫలహారాదులు పంచిపెట్ట బడినాయి.

తరువాత, 'ఆంధ్రప్రభా' సంపాదకులైన వార్ల వెంకటేశ్వర రావుగారి అధ్యక్షతన శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య విద్యా కళాశాల ఆవరణలో బహిరంగ సభ యేర్పాటైనది. వెంకటేశ్వర రావుగారు తమ ఉపన్యాసంలో, ప్రభాకర శాస్త్రిగారితో తమ పరిచయం సంగతి ప్రస్తావించి, వారి ప్రతిభా సంపత్తులకు జోహార్లర్పించారు. తెలుగు సారస్వతానికి శాస్త్రిగారు చేసిన అమూల్య సేవలను ప్రశంసించారు. శాస్త్రిగారు పండితకవి, చరిత్రవేత్త, ఆయనలాంటి వారు బహు అరుదు అని అన్నారు. ఆయనది అమృత హృదయంఅని ప్రశంసిస్తూ, యోగమిత్ర మండలివారి విజ్ఞప్తి ప్రకారం శాస్త్రిగారి చిత్ర పటాన్ని వెంకటేశ్వర రావుగారు ఆవిష్కరించారు.

తిరువాళి మల్లంపల్లి సోమశేఖరశర్మగారు ప్రసంగిస్తూ, శాస్త్రిగారితో వారికున్న పరిచయాన్ని పరిశోధన కృషిలో కలిగిన అనుభవాలను తెలియజేశారు. శాస్త్రిగారికి ముందు లక్ష్మణ రావు వీరభద్రరావు ప్రభృతులు ఆంధ్ర సారస్వతానికి యెంతో సేవచేశారు. వారి సేవవల్ల మనకెంతో విజ్ఞానం లభించింది. శాస్త్రిగారు ఒక్క సాహిత్య రంగంలోనే గాదు, చరిత్ర పరిశోధనా రంగంలో గూడా సిద్ధహస్తులు. శాస్త్రిగారు ఎంతో ప్రయాసకైన ఓర్చి మారుమూలల ఉన్న పల్లెలకు, శిథిల దుర్గాలుగల ప్రాంతాలకు వెళ్ళి, ప్రాచీన చరిత్రా ధారాలను ఎన్నో సేకరించారు. ఎన్నో గ్రంథాలకు పీఠికలు వ్రాశారు. ఈ పీఠికలన్నీ అమూల్యము లైపట్టివే. వీటిలో ఏది బాగుండి ఏది బాగుగాలేదు అని ఎవరూ చెప్పలేరు. కారణం ప్రతిదానిలోనూ ఏదో విశేషముంటుంది గనుక. రచనా తీరులైన అనేక కావ్యాలు వ్రాశారు. సంస్కృతం నుంచి అనేక నవలలను తెలుగులోకి అనువదించారు. పాఠిశాసనాల పరిశోధనలో ఆయన ఆసక్తి యింతింత అని చెప్పనలేరు. ప్రతి శాసనం పుట్టు పూర్వోత్తరాలను పదికి స్వంత పరిశోధన సాగించి పూర్వ చరిత్రను వెలికి తీసివారు. ఇన్నియకు

వార్తాపత్రికల పుటలు నిర్ణయించే పద్ధతి

వెంటనే మార్పు చేయాలని ప్రతిపాదన

పూనా, సెప్టెంబరు 1: ఖరీదు బట్టి పేజీల సంఖ్య నిర్ణయించే ఇప్పటి పద్ధతిని వెంటనే రద్దుచేసి, వాటిని స్టాండర్డ్ సైజ్ పుటలు కలిగిన వార్తాపత్రిక అణాన్నరకు విక్రయించే పద్ధతిని ప్రవేశపెట్టవలసినదని భారతీయ భాషా వార్తాపత్రికల సంఘ కార్యనిర్వాహకవర్గం ఈ రోజు ప్రభుత్వాన్ని అభ్యర్థించినది.

వార్తా పత్రికల సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. ఆర్. భట్ అధ్యక్షతన క్రింద కార్యనిర్వాహకవర్గం నేడిక్కడ సమావేశమైనది. యూరోపియన్ న్యూస్ ప్రింటు ధర విపరీతంగా పెరిగిన కారణంచేత, బహుళ ప్రచారం కలిగిన వార్తాపత్రికలలో పాటిచేసే శాస్త్రీయ పత్రికలు, జిల్లాలలోని పత్రికల ఆర్థిక పరిస్థితి విచమించినదని కార్యనిర్వాహకవర్గం ప్రభుత్వానికి సూచించినది.

ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఎక్కువ పేజీలు ప్రచురించడానికి పత్రికలకు అనుమతి ఇచ్చే అవకాశంపై చర్చిస్తూ, కార్యనిర్వాహక వర్గం ఇలా సూచించినది:-"అట్టి అవకాశాలవల్ల చిన్న పత్రికలకు దెబ్బ తగలకుండా చేసే నిమిత్తం ఇప్పటి పద్ధతిని రద్దుచేయాలి. వాటిని స్టాండర్డ్ సైజ్ పేజీలు కలిగిన వార్తా పత్రిక అణాన్నరకు విక్రయించే పద్ధతి ప్రవేశపెట్టాలి."

అంతర్జాతీయ ముద్రణకర్తల సంఘం ఇండియాకు 2,500 టన్నుల కాగితం యిన్ న్యూస్ ప్రింటు కేటా యించినది. చిన్న పత్రికలకు సహాయంచేసే నిమిత్తం ఆ న్యూస్ ప్రింటు అంతటినీ చిన్న పత్రికలకే ఇవ్వాలనికూడా కార్యనిర్వాహకవర్గం కేంద్ర యమలీయ్య శాఖను అభ్యర్థించినది.

కార్య నిర్వాహకవర్గం చేసిన తీర్మానంలో ఇంకా ఇలా ఉన్నది:-

"ఎన్నికల ప్రచారానికి గాను ఆలిండియా రేడియో ఉపయోగించడానికి భారతీయ ప్రభుత్వం అవకాశం కల్పించలేదు. అందువల్ల ఎక్కువ పేజీలు ప్రచురించడానికి పత్రికలకు అవకాశం కల్పించ బడవచ్చు. ఆ సందర్భంలో పత్రికల నెలతో నిమిత్తం లేకుండా ఏ పత్రిక అయినా వారానికి ఎనిమిది పేజీలుమించి అదనంగా ప్రచురించకూడదని ప్రభుత్వం విధించవలసి ఉన్నది."

ఆరునెలల వరకు న్యూస్ ప్రింటును ఏ అవసరానికైనా ఉపయోగించడానికి ప్రభుత్వం అనుమతించినది. ఈ చర్యను ఖండిస్తూ, కార్యనిర్వాహక వర్గం ఇలా సూచించినది:- "పాఠ్య పుస్తకాలు, ఎక్సర్‌సైజ్ పుస్తకాలు, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన పుస్తకాలు వగైరా ప్రచురించే నిమిత్తం న్యూస్ ప్రింటు ఉపయోగించడానికి ప్రత్యేక సందర్భాలలో అనుమతి ఇవ్వవచ్చును. కాని, ఇప్పటి ఉత్తరువును రద్దు చేయాలి."

హైదరాబాదు (ఉస్మాన్‌గంజ్) మార్కెటు ధరలు

(నమ్మదగిన గుర్రా బర్కయ్య గారి వెంకటేశం)

హైదరాబాదు, సెప్టెంబరు 3: బంగారం తులం రు 131-8-0, వెండి 100 తు 217-0-0, వల్లా ఒకటికి పవను 55-50 పెసలు 45-46 కందులు 44-47 72 75 55-57 బంకలు 40-44 ఉలవలు 68 కంది పప్పు 63-64 కంది పప్పు దొన్న రి 73 పెసరపప్పు 110-112 మినపప్పు 90-100 78-12-0 పేదలెనగపప్పు 30-50 అనుదాలు 110-160 చింతపండు 52-56 మిర్చి 22-28 తునుముడు 11-12 ధనియాలు 16 శేర్లు ఉడుగు 37 45

మదరాసు ధరలు

మద్రాసు, సెప్టెంబరు 3.

బంగారం-వెండి వేలమర్యాదాన్ని 1 గంటకు పవరను 1-8 ఎద్దుబొమ్మ పేర్పులాక్కుతోపాటు రు 78-10-0 పెట్టాలంగారు తులం 114 2-0 మూసి బంగారు 111-12-0 వీసువెండి తులం 100-8 (రెడి) 190-8-0 వెండి తులం 1-8 1-15-0

వేరుశెనగ, (531 పా 1-8 ఎద్దుబొమ్మ గిడ్డంగులు పెట్టిన - పేర్పులాక్కుతో సహా) కడపరి రు. 180-182

పేరుశెనగనూనె ఎక్కువెల్లర్ వలో 3½ డబ్బా (500 పా.) రు. 360-0-0

కొబ్బరి కాయ మాన (37½ వీసులు గల రత్నపు) ఒకటి-

క్వీలాన్ (ఎమ్. ఎస్. బ్రాండ్) రు. 39-12-9
యస్. బ్రాండ్ 39-10-9

ఆముదం

500 పౌనుల గల బాదున ఒకటికి
"తిరువత్తూర్" రు. 420-0-0
నరసారావుపేట" రు. 425-0-0

పంచదార

ప్యూర్ 102-0-0
పోలీపారి రు. 103-12-1

ఢిల్లీ మార్కెట్ ధరలు

బన్సీధర్ కురియా మల్, సుగంధద్రవ్యముల కమిషన్ ఏజెంట్లు గడ్డోడియా మార్కెటు, ఢిల్లీ.

ఢిల్లీ, సెప్టెంబరు 1. 84½ పౌనుల పుణుగు 1 కి ధరలు మిరియాలు 570-0-0. లవంగాలు 295-0-0 దాసరి చెక్క 96-0-0-97 కొంపు 170- ఏలకులు- పేలర్ 160-165 దక్కన్(తేడు 1-కి)రు. 28, 35-0-0 నక్కలు పెనాంగ్ (పుణుగు 1-కి) 89 90 సింహళం 80 81 మంగళూరు 110-0-0 కాస్త 85-86 పసుపు సంగి 36 0-0 ఈరోడ్ 30-35-0-0 నిజామాబాద్ 26-0-0 దుగ్గిరాల 28-0-0 గద్వాల 22 28-0-0, కడూరి 81-82. కొల్లూరి - తిప్పాడు 88-95, వస్త్రమిత్యాం 37-38 పెరవకాయలు 85- శెంబేలకర్ర 60-84, దనియాలు, ఎన్నవి. 70-80, పెద్దవి 55-65 ఆజ్వాన్ మాల్వా 33-36 కర్పూరం 40-45 పోస్ 55-70, పెంపులు 23-24 మామిడి పరుగు 40- 75, బొప్పాయిగింజలు 58-62 మెహందీ పూర్ మార్కు 40-0-0. బాదం 160 కిస్మిస్ 100-0-0 జీడిపప్పు 165-170.

పాదరక్షల డీలర్లు

దసరా, దీపావళి పండుగలు దగ్గరకు వస్తున్నవి. బి. ఎస్. సి. పాదరక్షలకు మీరు ఆర్డరు యిచ్చి వున్నారా? తోలు, కావ్వాసు పాదరక్షలకు ఇప్పుడే విజయవాడలో 17/7¾, మునిసిపల్ ఆఫీసు రోడ్డుమీద మా బి. ఎస్. సి. హోల్‌సేల్ డిపోకు గాని, మీ సమీపమున గల డిస్ట్రిబ్యూటరుకు గాని ఆర్డరు యివ్వండి. తోలు పాదరక్షలలో కొత్త రకములు దొరకును.
బాటా షూ కంపెనీ లిమిటెడ్,
కలకత్తా.

మదనకామేశ్వర తైలం

ఇది మేహములు, నిక్కాక, విస్సర్పము, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని బండించి, మంచి బలమును వీర్యవర్ధనమును కలిగించుటలో అద్భుతమైనది 2 దిమ్మలు రూ॥ 20 తులముల దిమ్మ రు. 2 పోస్టేజి ప్రత్యేకము.
పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెద్దిరెడ్డి, (నెల్లూరుజిల్లా)



అన్ని మందులషాపులలోను లభిస్తుంది.

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక వెల 4 అణాలు.
5-9-1951 బుధవారము. ఈ వారపు కథలు.
సముద్ర సందర్శనం—శ్రీ బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు
ఉద్యోగి — "శివశ్రీ"
తరంలో అంతరం — శ్రీ రాళ్లబండి నరసింహమూర్తి
నిక్షేపరాయుళ్లు — "శ్రీరాగి"
ఎవరిది పిచ్చి? — "జారు"
బొమ్మరిల్లు, రాజకీయాలు, సినిమా, సీరియల్స్, వగైరా.

ఫిల్మ్ బ్యాటర్లు:
ఆంధ్ర, దత్తమండలములు: నవయుగ ఫిల్మ్సు, విజయవాడ. — మైసూరు: ప్రకాశ్ పిక్చర్సు, బెంగుళూరు సిటీ. — నైజాం: కర్నాటక ఫిల్మ్సు లిమిటెడ్, సికింద్రాబాద్.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.